17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 12 సెప్టెంబర్ 2024 | పేజీలు 12

## మండలంలో మొక్కుబడిగా
# ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

**కేటాయింపు వివరాలు తెలుపకుండా గోప్యత.**

ఉరవకొండ, మేజర్ న్యూస్

మండలంలో మొక్కుబడిగా ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ జరుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మండలానికి ఎంత విత్తనం కేటాయించింది వెల్లడించకుండా వ్యవసాయ అధికారులు గోప్యత పాటిస్తున్నారు. ప్రభుత్వం 80 శాతం రాయితీ విత్తనాన్ని ( ఉలువ, అలసంద ) పంపిణీ చేస్తున్న విషయం రైతులకు తెలపడం లేదన్న విమర్శలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సిబ్బంది తమ వంతు వాటా విత్తనం స్వాధీనం చేసుకుని రైతు సేవా కేంద్రాల్లో పోగు చేసుకొని పంపిణీ చేయకుండా



ఉరవకొండ మండల వ్యవసాయ కార్యాలయం.

నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తే ఎలాగని రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలో తొలుత షేక్షాన్నిపల్లి , రాకెట్ల రైతు సేవా కేంద్రాల్లో

మిగతా 2లో

## వరద బాధితులకు..
# అనంత సాయం..

సీఎం బాబు పిలుపుతో కదిలిన కూటమి ప్రజాప్రతినిధులు..

కార్యోన్ముఖులైన మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్

ఆపత్కాలంలో అమిలినేని ఆపన్న హస్తం...

ప్రత్యేక బృందంతో విజయవాడ 40 డివిజన్‌లో దగ్గుపాటి సేవలు..

ఇంటింటికి వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పరిటాల సునీత..

1000 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేసిన బండారు శ్రావణి శ్రీ...

వెయ్యి క్వింటాళ్ల బియ్యం, సరుకులు పంపిణీకి సిద్ధం చేస్తున్న పల్లె సింధూర రెడ్డి

సీఎం సహాయనిధికి రూ. 2 లక్షల చెక్ అందజేసిన ఎమ్మెస్ రాజు

ఉచితంగా రెండు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు

04













జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గ్రీన్ సిగ్నల్...

ముంపు ప్రాంతాల్లో ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం విద్య మేజర్ న్యూస్

కనీ విని ఎరుగని రీతిలో విజయవాడ నగరాన్ని బుడ్డమేరు వరద రూపంలో అతలాకుతలం చేసింది. ఫలితంగా విజయవాడలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి. కనీసం మంచినీరు కూడా దొరకని పరిస్థితుల్లో దాదాపు రెండు లక్షల మంది ప్రజలు బాధితులుగా మారారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దదిక్కుగా మారారు. కష్ట సమయంలో ప్రాంతం వేరైనా.. బాధితులు ఎవరైనా.. ఆదుకునే నైజం కలిగిన అనంత ప్రజలు విజయవాడకు వచ్చిన కష్టాన్ని చూసి చలించిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు అనంతకు చెందిన మంత్రులు,

## పరిసరాలను పరిశుభ్రంగా
# ఉంచుకోవాలి



**అధికారులు విధుల్లో... అలసత్వం వహిస్తే కఠిన చర్యలు**

**ప్రభుత్వ కార్యాలయంలో ఆవరణలో పచ్చదనంతో ఉండాలి**

**సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

అమడగూరు, మేజర్ న్యూస్ :

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. తడి, చెత్త పొడి చెత్త ఎలా సేకరిస్తున్నారన్న వివరాలను కలెక్టర్ అధికారులు అడిగి అడిగి తెలుసుకు న్నారు. మండల కేంద్రంలో పంచా యతీగా ఉన్నందున గ్రామ సచివాలయం సిబ్బంది పంచాయ తీరాజ్ సిబ్బంది అందరు కలసికట్టుగా చెత్త రహిత గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్య క్రమాలలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు

మిగతా 2లో

## కలెక్టర్ గారు...
# మా బాధ ఆలకించండి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్



నగరం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వెనుక ఉన్న గేట్ మూసి వేయడంతో ఆసుపత్రిలోకి రావాలంటే గేట్ ఎక్కాల్సిందే . వారి అవస్థలతో రోజు రోజు కూ దయనీయంగా మారింది. గతం లో ఎన్నడూ లేని విధంగా ఉన్న ద్వారాన్ని మూసివేయడం తో ఆసుపత్రి కి వచ్చే సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మా గోడు ఆలకించండీ అంటూ వేడు కుంటున్నారు. ప్రజా ప్రతినిధులు అయిన తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## గణనాథునికి..
# ఘనంగా వీడ్కోలు

**బై .. బై..గణేశా అంటూ.. విశేష పూజలు చేసిన భక్తులు**

**పట్టణంలో అర్ధరాత్రి వరకు కొనసాగిన వినాయక శోభాయాత్ర**



- లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వినాయక రథంను లాగి.. శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్
- గణేష్ మహారాజ్ శోభాయాత్ర ను వేల సంఖ్యలో తిలకించిన పట్టణ ప్రజలు
- డీజే డాన్సులతో, కోలాటం డ్రమ్స్ వాయిద్యాలతో పులకించిన కదిరి పట్టణం
- వరుస క్రమంలో నిమజ్జనానికి తరలిన గణనాథులు

కదిరి, మేజర్ న్యూస్:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ వ్యాప్తంగా ఉన్న వీధుల్లో 150 కి పైగా వినాయక విగ్రహ ప్రతిమలను భక్తులు ఏర్పాటు చేసుకొని ఐదు రోజుల పాటు పూజలు నిర్వహించారు. ఐదవ రోజు బుధవారం గణనాథని శోభాయాత్రను

మిగతా 3లో



**జిల్లాలోని ప్రతి ఎకరా సాగు చేసే విధంగా**

# చర్యలు తీసుకోవాలి

**లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం మేజర్ న్యూస్:

జిల్లాలో ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతంగా చేయాలని, ప్రతి ఎకరా సాగు చేసే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ అనుబంధ రంగా సంస్థలైనటువంటి పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, ఉద్యానవనం, ఏపీఎంఐపీ, సిరికల్చర్, మార్కెటింగ్, ఫిషరీస్, కోఆపరేటివ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మిగతా 3లో



## అంగన్వాడి కేంద్రంలో క్విజ్ పోటీలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగరంలోని రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రంలో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అంగన్వాడి టీచర్ లక్ష్మీ నరసమ్మ బాలింతలు, గర్భిణీలు, కిశోర బాలికలకు టీకాలు వేయడం వల్ల కలిగే ఉపయోగాలు ఏమిటి, ఏఏ నెలల్లో టీకాలు వేయడం జరుగుతుంది. అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లిపాలు ఎలా శ్రేయస్కరం, చిన్నారులకు ఎంత వయస్సు వచ్చే వరకు తల్లి పాలు పట్టాలి, పౌష్టికాహారం ఏఏ ఆహారాల్లో ఉంటుంది. అనే ప్రశ్నలు అడగడం జరిగింది.

## మండలంలో మొక్కుబడిగా ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

▸▸ మొదటి పేజీ తరువాయి

మాత్రమే ప్రత్యామ్నాయ ఉలవ విత్తనం రైతులకు పంపిణీ చేశారు. మిగిలిన రైతు సేవా కేంద్రాల్లో కనీసం రైతుల వివరాలు కూడా నమోదు చేయని పరిస్థితి నెలకొంది. దీంతో విత్తన పంపిణీ పట్ల మండల వ్యవసాయ శాఖ పై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం కావడంతో, నిన్నటి రోజు ( బుధవారం ) హడావుడిగా రాయంపల్లి, నెరమెట్ల రైతు సేవా కేంద్రాల్లో రాయితీ ఉలవ రైతులకు పంపిణీ చేశారు. ఖరీఫ్ మొదట్లో ఆశించిన మేర వర్షం పడకపోవడంతో రైతులు అరకొర మాత్రమే ప్రధాన పంటలు సాగుచేసిన పరిస్థితి. తప్పనిసరి పరిస్థితుల్లో కంది పంట కొంతవరకు సాగు చేస్తే, వేరుశెనగ పూర్తిస్థాయిలో పంట వేయని పరిస్థితి దాపురించింది. కనీసం ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులను ప్రోత్సహించింది. వీరిని ఆదుకోవాలన్న ధ్యేయంతో 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాన్ని రైతులకు పంపిణీ చేయాలని ఉలవ, అలసంద విత్తనాన్ని మండలానికి కేటాయించింది. అయితే మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది విత్తనాన్ని పంపిణీ చేయకుండా తాత్సారం ప్రదర్శించడం తగదని, మండల వ్యాప్తంగా మిగిలిన అన్ని రైతు సేవా కేంద్రాల్లో రాయితీ విత్తనాన్ని తక్షణమే పంపిణీ చేయాలని రైతులు మండల వ్యవసాయ అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : గుంతకల్లు పట్టణంలోని శ్రీలంక కాలనీ లోని అంగన్వాడి సెంటర్ నందు సూపర్ వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లులు, గర్భవతులు, బాలింతలు ముఖ్యంగా రక్తహీనత లేకుండా చూసుకోవాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా పరీక్షకు వెళ్లాలని, పుట్టిన పిల్లలకు టీకాలు క్రమం తప్పకుండా నెల వారీగా వేయించాలన్నారు. స్థానిక ఆహార పదార్థాలను ఉపయోగించి 2సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న తల్లులలో పోషకాహారం ఎలా తయారు చేయాలో అవగాహన కల్పించాలని, 2సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల తల్లులు మరియు కుటుంబ సభ్యులను కాంపమెంటరి ఫీడింగ్‌తో పాటు నిరంతరం తల్లిపాలు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కలిగించాలని అంగన్‌వాడి వర్కర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్‌రేష్మాఖాన్, తల్లులు, పిల్లలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికలో కంప చెట్లు తొలగింపు పనులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : గ్రామస్తుల ప్రయోజనార్థం హిందూ స్మశాన వాటికలో కంప చెట్ల తొలగింపుతో పాటు గ్రావెల్ పనులు చేసినట్లు షేక్షానిపల్లి సర్పంచ్ పల్లి లింగన్న, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తెలిపారు. గ్రామంలో హిందూ స్మశాన వాటికలో చేపట్టిన పనుల వివరాలను గ్రామ సర్పంచ్ పల్లి లింగన్న వెల్లడించారు. స్మశాన వాటికలో అంత్యక్రియలకు ఇబ్బంది కరంగా ఉన్న కంప చెట్లను పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామం నుంచి స్మశానానికి వెళ్లే దారి గుంతల మయంగా ఉండడంతో అక్కడక్కడ గ్రావెల్ పనులు చేయించినట్లు చెప్పారు. అంతిమ సంస్కారాలు అనంతరం బాధితుల సౌకర్యార్థం పెద్ద ఏర్పాటుతోపాటు ఒక సిస్టర్ నీటి ట్యాంకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న పంచాయతీ నిధులతో హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేసినట్లు గ్రామ సర్పంచు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

తప్పవని హెచ్చరిం చారు.పంచాయతీలకు ఆదాయం వచ్చే వనరుగా ఈ సంపద కేంద్రాన్ని తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జీవితంలో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్వచ్ఛత ప్రతి ఒక్కరు బాధ్యతని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపుని చ్చారు. అనంతరం ఆమడగూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సంబం ధిత అధికారులకు శాఖల వారీగా సమ స్యలు ను పరిష్కరిం చాలని కలెక్టర్ అధి కారులను ఆదేశిం చారు. అనంతరం ఎంపీడీవో కార్యా లయంలో , ఐకెపి కార్యాలయాన్ని తనిఖీ నిర్వ హించారు. కార్యా లయంలో అపరిశుభ్రతను తొలగించి పరిసరాలు పరిశుభ్రత ను పాటించాలన్నారు. అనంతరం మహమ్మ దాబాద్ లో చెత్త సంపద కేంద్రాన్ని



తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయం ఎదుట గ్రామ సచివాలయం ఎదుట కలెక్టర్ చేతన్ చెట్లు ను నాటారు. ఈ కార్యక్రమంలో డి ఎల్డిఒ శివకుమారి, డి ఎల్పిఒ అంజనప్ప, ఎంపీడీవో మునెప్ప, ఆర్డబ్ల్యూఎస్ జె ఈ అనిల్, ఏపిఎం గోపాల్, పిఆర్ జేఈ గుప్తా, ఏపీఓ అమరావతి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## తాహ బ్యూటీ పార్లర్‌లో అగ్ని ప్రమాదం

### భారీగా ఆస్తి నష్టం

### సకాలంలో స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగరంలోని సాయి నగర్ నాలుగవ క్రాస్ లో ఉన్న తాహా బ్యూటీ పార్లర్‌లో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన సిబ్బంది హుటాహుటిన బయటికి పరిగెత్తారు. గమనించిన స్థానికులు విషయాన్ని అగ్నిమాపక శాఖకు తెలియజేయడంతో అప్రమత్తమైన అగ్నిమాపక శాఖ అధికారి లింగమయ్య తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఒక్కసారిగా లోపల అగ్ని కీలలు రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని వారు తెలియజేశారు. ఈ ప్రమాదంలో రూ 8 లక్షల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. పార్లర్ లోని ఎయిర్ కండిషనర్లు, బ్యూటీ పార్లర్ కు సంబంధించిన బ్యూటీ ప్రొడక్ట్స్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి అని నిర్వాహకులు తెలియజేశారు.

## పెద్ద ముష్టూరులో పౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : పౌష్టికాహారాన్ని సక్రమంగా తగినంత మోతాదులో తీసుకుంటే బిడ్డతోపాటు తల్లి సంపూర్ణమైన ఆరోగ్యం కలిగి ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. విజయ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తెలిపారు. మండల పరిధిలోని పెద్ద ముష్టూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎన్. విజయ కుమారి అంగన్వాడి సిబ్బంది, గర్భవతులతో కలిసి పోషణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు శరీరానికి కావలసిన సంపూర్ణ పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పళ్ళు, గుడ్డు లాంటివి మిళితమై ఉండాలని, ఒకే రకమైన ఆహారం భుజిస్తే పోషకాహార లోపం ఏర్పడి రక్తహీనతకు దారితీస్తుందని అవగాహన కల్పించారు. చిన్నారులకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే సరిపోతాయని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వాలని గుర్తు చేశారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, భ్రూణ హత్యల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. విజయలక్ష్మి గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ గోవిందమ్మ, భూలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తండాలో వైభవంగా మారెమ్మ జాతర.. సిడిమాను ఉత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని తాండ గ్రామంలో వైభవంగా మారెమ్మ జాతర లోసిడిమాను ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మారెమ్మ జాతర పూజలలో భాగంగా నిర్వహించిన సిడిమాను ఉత్సవం భక్తులను స్థానిక ప్రజలను ఆకట్టుకున్నది కర్ణాటకలోని గౌరసంద్రం మారెమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం జరిగే జాతర పూజలను పురస్కరించుకొని బెలుగుప్ప తాండాలో కూడా మారెమ్మ పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా మారెమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజారి చంద్ర నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పూనకం వచ్చిన పూజారిని సిడిమాను కట్టి చుట్టూ తిరుగుతూ భక్తులపై పూలను చల్లి ఆశీర్వదించారు. భక్తితో జరిగే కార్యక్రమంతో గ్రామంలో పాడిపంటలు వృద్ధి చెందుతాయని గ్రామస్తుల నమ్మకం.



## నిత్యవసర సరుకులు, దుస్తుల సేకరణ

**పామిడి, మేజర్ న్యూస్** : విజయవాడలోని వరద బాధితులను ఆదుకునేందుకు టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో ఆర్‌ఆర్ రమేష్ నేతృత్వంలో తెలుగు తమ్ముళ్లు నిత్యవసర సరుకులు, దుస్తులను సేకరిస్తున్నారు. పట్టణంలోని పలువార్డులలో టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి విజయవాడలోని వరద బాధితుల స్థితిగతు లను వివరిస్తున్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, మాజీ ఎంపీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు, టీడీపీ నాయకులు బొమ్మా మోహనకృష్ణ, సుంకప్ప, పత్రా శ్రీనివాసులు, శ్రీరాములు, టపాల్, షేక్షా, వెంకటరమణ, జగన్నాథ్, రఫీ, హరి తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఉద్యాన పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ బెలుగుప్ప మండలం లోనిఉద్యాన రైతులకు ఉద్యాన పంటలలోని సమగ్ర సస్యరక్షణ చర్యలు మరియు చీడపీడల నివారణపై రైతులకు వివరించడం జరిగింది. మండల పరిధిలోని దుదేకుంట గ్రామం నందు రైతులతో ఉద్యాన శాఖ అమలు చేయు పథకాలు మీద రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది, ఇందులో భాగంగా ఉద్యాన అధికారి కృష్ణ తేజ మాట్లాడుతూ ఉద్యాన శాఖ 2024-25 ఆర్థిక సంవత్సరం అమలు చేయు పథకాలైన ఎంఐడిహెచ్ మరియు ఆర్కెవివై క్రింద కొత్త తోటల పెంపకం, హైబ్రిడ్ వెజిటేబుల్ సీడ్, విడిపూల సాగు, ప్యాక్ హౌస్, ఫారం పాండు, హైబ్రిడ్ వెజిటబుల్స్ కల్టివేషన్, యాంటీ బర్డ్ నెట్ ( పక్షుల నియంత్రణ వల ) తదితర వాటిపైన 40- 50% రాయితీతో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అనంతరం క్షేత్రస్థాయి పర్యటన మరియు ఈ-క్రాప్ నమోదును పరిశీలించడం జరిగింది. అలాగే ఈ- పంట నమోదు సెప్టెంబర్ 15లోగా పూర్తి చేయాలని, రైతులు పంట నమోదు చేపించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## యాడికి మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ



**యాడికి, మేజర్ న్యూస్** : రాజకీయ ప్రేరణతో సుప్రీమ్ కోర్టు ధర్మాసనం రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీలను రాష్ట్రాలు వర్గీకరించుకోవచ్చు అన్న తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం భారతదేశ వ్యాప్తంగా ప్రతిఘటన నిరసన కార్యక్రమం నిర్వహించారు. యాడికిలో మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా ర్యాలీ నిర్వహించారు. ఈ ఉద్యమంలో యాడికి మండల వ్యాప్తంగా నాయకులు, మాల కుల పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల వ్యాప్త నాయకులు, కుల పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# గణనాథునికి.. ఘనంగా వీడ్కోలు

▸▸ మొదటి పేజీ తరువాయి

అత్యంత వైభవంగా కదిరి పట్టణంలో కొనసాగింది. మొదటగా పట్టణంలోని శ్రీమద్ కదిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయ కుడికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి రాలిని ర్యాలీని అనంతరం వినాయకుడి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసా రథి ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగానే లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహ పల్లకిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇతరులు లాగి శోభాయాత్ర ప్రారంభం కాగా రైల్వే స్టేషన్ ప్రాంతానికి చేరుకొని అక్కడ వినాయకుడికి పూజలు నిర్వహించి పట్టణంలోని వినాయక విగ్రహ ప్రతిమల శోభాయాత్ర ర్యాలీ ప్రారంభమైంది. ఆనవాయితీగా లక్ష్మి నరసింహ స్వామి ఆలయ విగ్రహం మొదట రాగా, పట్టణంలో వివిధ వీధుల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ఒకదాని వెంట ఒకటి వరస క్రమంలో రావడం జరిగింది. ఈ సందర్భంగా నే వేల సంఖ్యలు పట్టణ ప్రజలు శోభాయాత్రను తిలకి శోభాయాత్రను తిలకిస్తూ.. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా గణనాథుని విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పట్టణవాసులు వాటిని తిలకిస్తూ.. మొక్కులు తీర్చుకుంటూ గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. వినాయక విగ్రహ ప్రతిమలను ట్రాక్టర్ల పై ఉంచి ర్యాలీ కొనసాగడం జరిగింది. వినాయక పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ ప్రతిమలు భక్తులను ఆకట్టుకు న్నాయి. కేరళకు చెందిన ప్రత్యేక నృత్య కళాకారులు, తోపాటు వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు తరలివచ్చి శోభాయాత్రలో పాల్గొని తమ ప్రావిణ్యతను చాటారు. వాహనాల ఎదుట టపాసులు పే, డిజె డాన్సులు యువత హెూరెత్తిం చారు. అలాగే కోలాటం డ్రమ్స్ వాయిద్యాలు నడమ పట్టణమంతా పులకించిపోయింది . బోలో జై మహారాజ్ గణేష్ కి జై... అంటూ భక్తులు గణనాథులు విగ్రహాలను తనివి తీర చూస్తూ.. పులకిం చారు. పట్టణంలో రెండు గంటలకు ప్రారంభమైన శోభాయాత్ర ర్యాలీ బుధవారం అర్ధరాత్రి వరకు శోభాయాత్ర ర్యాలీ కొనసాగిం చారు. ప్రతి విగ్రహం వద్ద పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగింది. శోభాయాత్ర ర్యాలీ ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగడం తో పట్టణ వాసులు పోలీసులు ఊపిరి పిలుచు కోవడం జరిగింది. కాగా పూల మండీల నిర్వాహకులు ఏడాదిలాగే ఈ ఏడాది కూడా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులతో పాటు పుర ప్రజలు పాల్గొన్నారు. అనంతరం కదిరి రూరల్ మండలం ముత్యాల చెరువు వద్దనున్న చెరువులో వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని దేవుని అధికారులు, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో విగ్రహ కమిటీ సభ్యులు నిమజ్జనం నిర్వహించారు.

## సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బడి పిల్లలు పోషక విలువలతో కూడిన సమతుల ఆహారాన్ని చేసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుం దని ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుపా ల్ బాయ్ తెలిపారు. మండల పరిధిలోని రాయం పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు తలారి గోపాల్ తో కలిసి బుధవారం పోషకాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ మనకు అందుబాటులో లభించే తాజా ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, మాంసకృతులు లాంటివి ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. అవసరం మేరకు, తగిన మోతాదులో పౌష్టికాహారం తీసుకోకుంటే పలు రకాల రుగ్మతులు వేధిస్తాయని సూచించారు. దీంతో కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతల్లో పౌష్టికాహార లోపాలు తలెత్తే ప్రమాదం లేకపోలేదని చెప్పారు. శరీరానికి శక్తినిచ్చే పిండి పదార్థాలు, మాంసకృతులు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజలవణాలు మిళితమైన పౌష్టికాహారాన్ని తరచూ ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసే బాలామృతం, కోడిగుడ్డు, పాలు అదనపు ఆహారంగా తీసుకుంటే మేలన్నారు. పౌష్టికాహారాన్ని వయసును బట్టి తగినంత తీసుకోవాలి, లేదంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని గుర్తు చేశారు. ప్రధానంగా తగినంత పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లితోపాటు బిడ్డ సురక్షితమైన సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ పక్రున్ని బీ, పాఠశాల ఉపాధ్యాయిని, అంగన్వాడి కార్యకర్తలు తిమ్మక్క, జ్యోతి, ఆయాలు రేణుక, వంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు శాపంగా మారిన జీఓ 85ను రద్దు చేయండి



కుందుర్పి, మేజర్ న్యూస్ : వైద్యులందరికీ శాపంగా మారిన జీవో 85ని రద్దు చేయాలని మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో బుధువారం డాక్టర్లు నిరసన తెలియజేశారు. కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందించిన డాక్టర్లకు ఇబ్బందికరంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 85ను తక్షణమే రద్దు చేయాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారులు అనూషదేవి, పటాన్ చాంద్ బేగం, నారాయణ స్వామి, సోమేశ్ కుమార్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ప్రభుత్వం వైద్యులపట్ల నిర్లక్ష్యంతో ప్రభుత్వం జీవో నెంబర్ 85ని తీసుకురావడం బాధాకరమని జీవో రద్దు కోసం వైద్యులు రోడ్లెక్కకముందే ఆ జీఓ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రతి ఎకరా సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ..ఈ పంట నమోదు ప్రక్రియ నిర్దేశించిన గడువు సెప్టెంబరు 15వ తేదీ లోపు పూర్తిచేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రతి ఎకరా సాగులోకి చేసే విధంగా చూడాలని వ్యవసాయ మరియు ఉద్యాన అధికా రులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలోని కౌలు రైతు కార్డుల జారీ ప్రక్రియలో అలసత్వం వహించకుండా నిర్దేశిత కాలంలోనే పూర్తి చేయాలని, ఈ ఖరీఫ్ సీజన్ నందు జూన్ 15 నుండి ఆగస్టు రెండో వారం వరకు వర్షాభావ పరిస్థితుల వలన సాధారణ సాగు విస్తీర్ణం కన్నా తక్కువ విస్తీర్ణము అవడం జరిగిందని, మిగిలిన విస్తీర్ణం ఈ ఖరీఫ్ సీజన్ నందు ప్రత్యామ్నాయ విత్తనాలను సరఫరా చేసి రైతులను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని, మిగిలిన దానిని సాగులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామస్థాయిలో ప్రణాళికలను తయారుచేసి సాగు విస్తీర్ణం పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాల న్నారు. గురువారం ఆల్ ఇండి యా రేడియో నందు ఉదయం 7.45 నిమిషాల నుండి 8.15 నిమిషాల వర కు పంట సాగు దారు హక్కు పత్రం గురించి రైతులకు తెలియజేయడం జరుగుతుందని, అలాగే రైతులతో వారి సమస్యలకు సమాధానాలు తెలియజే యడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని సమస్యలు తెలి యజేసి పరిష్కారాలను తెలుసుకోవాలని చెప్పారు. ఇప్పటికే ప్రచారం చేయ డం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించు కోవాలన్నారు. రైతు నష్టాలు,రైతు మరణాలను లేకుండా చేయాలని లక్ష్యాలతో అందరూ పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన అధికారులు, పట్టు పరిశ్రమశాఖ, పశు సంవర్ధక శాఖ, ఏపీఎంఐపి, ఫిషరీస్, కో-ఆపరేటివ్ ఏడి మార్కెటింగ్ అధికారులు మండల స్థాయి అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో రిటైర్డ్ ఉపాధ్యాయునికి సన్మానం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి గా చదివి ప్రధానోపాధ్యాయులుగా వృత్తిని చేస్తు పదవి విరమణ పొందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ శివానం ధకు జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది బుధవారం సన్మానించారు. గతంలో ఇక్కడే (1968-69) చదివి వివిధ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులుగా పని చేస్తు ప్రధానోపాధ్యాయులకు పదవి విరమణ పొందిన వీరు చదువుకున్న పాఠశాలకు కొంత (రూ.10000లు) రుణం తీర్చుకున్న సందర్భంగా వీరికి ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం పూల మాలవేసి శాలువతో సన్మానించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెలలో అబార్షన్లు.. రక్త నమూనాల సేకరణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల పరిధిలోని శ్రీరంగపురం గ్రామంలో జయరాం అనే రైతుకు సంబంధించిన గొర్రెల మందలో సుమారు 20 గొర్రెలు ఈసుకు పోవడం జరిగిందని పశు వైద్యుడు డాక్టర్ రమేష్ తెలిపారు. బుధవారం శ్రీరంగాపురంలోని ఈసుకుపోయిన 20 గొర్రెలు మరియు 8 విత్తన పొట్టేళ్ల యొక్క రక్త నమూనాలు సేకరించి వ్యాధి నిర్ధారణ నిమిత్తము కళ్యాణదుర్గం ప్రాంతీయ వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలకు రక్త నమూనాలను పంపడం జరిగింది. గొర్రెలలో 2 శాతం అబార్షన్ లు సాధారణమని, అంతకుమించి ఉన్నచో పశు వైద్యాధికారికి సమాచారం ఇవ్వాలని డాక్టర్ రమేష్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు మారుతి, విజయ్ కుమార్, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## శ్రీ చిక్కణ్ణేశ్వర వినాయక నిమజ్జనం





కనేకల్లు మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాల యంలో ప్రసిద్ధించిన వినాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అయిన బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ట్రాక్టర్ పై వినాయక ప్రతిమను కూర్చొని పెట్టి స్వామిని అలంకరించి పట్టణ పురవీధుల గుండా మేల తాళాల మధ్య స్థానిక దేవాలయం నుండి కిందికేరి వరకు బస్టాండ్ మీదుగా శ్రీ చిక్కనేశ్వర వడియార్ హెచ్ ఎల్ సి కాలువలో స్వామి వారిని నిమజ్జనం గావించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందో బస్తు నిర్వహించారు. ముఖ్యంగా శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన నాయక కమిటీ వారు ఈ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి రంగులు వేయకుండా డీజే లు లేకుండా సంస్కృతి సంప్రదాయాల మధ్య మేళ తాళాలతో భక్తి పాటల మధ్య స్వామివారి నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

## కన్నుల పండువగా మారెమ్మ జాతర



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని పలు గ్రామాల్లో మారమ్మ జాతర కార్యక్ర మాలు మంగళ బుధవారాల్లో కన్నుల పండు వగా జరిగాయి. మండల పరిధిలోని నిజవల్లి, మల్లయనూరు, మాయదార్లపల్లి, బొమ్మచ్చిపల్లి గ్రామాలలో జాతర సందర్భంగా మారెమ్మ దేవతను అందంగా అలంకరించి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాల తో మీరేమిర్మిట్ల గొలుపే విధంగా అలంకరించడం భక్తులను ఆకట్టుకుం ది. నిజవల్లిలో జరిగిన మారెమ్మ జాతర కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ప్రభాకర్ పిలుపు మేరకు అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, వైసిపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, ఎంపిపి కమలానాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, సర్పంచులు మారుతీశ్వరి రామమూర్తి, జగన్, హసీనాబి ఆథావులా, గంగాధర పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రధానం



కనేకల్లు, మేజర్ న్యూస్ : టీచర్స్ డేనీ పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయు లుగా అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఖజానా ఉద్యోగుల సంఘం కార నిర్వహణ కార్యదర్శి చల్ల కిషోర్ చౌదరి మాట్లాడుతూ ఉద్యోగులకు అవా ర్డులు అందుకున్న అందుకొన్న వారికి అభినందనలు తెలుపుతూ సన్మానం కార్యక్రమం నిర్వహించామన్నారు. తుంబిగనూరు ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు. ఉద్యోగులు ఎంత శ్రమించిన విద్యార్థుల కోసం కష్టపడి చదువు చెప్పిన ఏదో ఒక తీరని లోటు ఉద్యోగు లలో ఉంటుందన్నారు. ఇలా అవార్డులు అందుకోవడం వలన వార శ్రమకు ఫలితంగా ఎంతో సంతృప్తిని ఇస్తుంది ఉద్యోగులకు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా ఉద్యోగుల సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా కిషోర్ చౌదరి, సబ్ ట్రెజరీ అధికారి అమర్నాథ్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు.. అనంత సాయం..



వరద బాధితులకు నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేస్తున్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు

## ఆపత్కాలంలో అమిలినేని అప్పన్న హస్తం..

ఆపత్కాలంలో కళ్యాణ్‌దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు నేనున్నానంటూ ఆపన్న హస్తం అందించారు. సీఎం సహాయ నిధికి రూ. 50 లక్షల చెక్ అందజేయడంతో పాటు కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలను చైతన్య పరుస్తూ సేకరించిన నిత్యవసర సరుకులను భారీ ఎత్తున పంపిణీ చేశారు.

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రజా ప్రతినిధులు వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తూ.. వారి మన్ననలు పొందుతున్నారు.

### కార్యోన్ముఖులైనమంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్

పుట్టెడు కష్టంలో ఉన్న విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు అనంత జిల్లాకు చెందిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యోన్ముఖులు అయ్యారు. ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ జరిగిన అంశాన్ని ఎప్పటికప్పుడు అంచనా కడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా సాయం పొందేందుకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని శాయశక్తుల కృషి చేస్తున్నారు. నిరంతరం అధికారులతో మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని పరిహారం రూపంలో ఎలా పూడ్చాలా అన్న విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహాలు తీసుకుంటూ తలమునకలయ్యారు. అదే సందర్భంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో రోగాల బారిన పడకుండా మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు మునిసిపల్ శాఖ మంత్రి నారాయణతో కలిసి మెడికల్ కళాశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఒక్కో మెడికల్ కళాశాల నుండి 42 మంది వైద్య నిపుణులు, పీజీ స్టూడెంట్లు వారం రోజులు పాటు సేవలు అందించే విధంగా సత్య కుమార్ యాదవ్ చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా వరద బాధితులకు తన వంతు సహాయం అందజేయడంలో ముందుంటున్నారు.



### ఉచితంగా రెండు ఆర్టీసీ బస్సులు పంపేందుకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గ్రీన్ సిగ్నల్..

బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడు ముందుండే అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సేవ చేసేందుకు వచ్చే ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోరు. ఈ క్రమంలోనే కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు దుర్గం ప్రజల నుండి వరద బాధితుల సహాయార్థం స్వీకరించిన 100 టన్నుల బియ్యం, 150 టన్నుల కూరగాయలు, చక్కెర కందిబేడలు, ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు విజయవాడ కు రవాణా నిమిత్తం రెండు ఆర్టీసీ బస్సులను ఉచితంగా పంపించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కలెక్టర్ వినోద్ కుమార్ తన సేవ తత్పరతను, బాధితులకు సహాయం అందించడంలో తనకున్న చిత్తశుద్ధిని మరోసారి రూఢి చేసుకున్నారు.



### 1000 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేసిన బండారు శ్రావణి శ్రీ...

సింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ విజయవాడ వరద బాధితుల ను ఆదుకునేందుకు బండారు నారాయణస్వామి ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మోకాళ్ళ లోతు వరద నీటిలో నడుస్తూ వెయ్యి కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్లను స్వయంగా ఇంటింటికి వెళ్లి అందజేశారు. అలాగే సీఎం సహాయ నిధికి తన ఒక నెల జీతంతో పాటు, తన తండ్రి ఒక నెల పెన్షన్ మొత్తాన్ని కూడా ఆమె వితరణంగా అందజేయడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.


బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి బియ్యం బస్తా అందజేస్తున్న మంత్రి సవితమ్మ

### వర్షంలోనే తడుస్తూ బాధితుల చెంతకు మంత్రి సవితమ్మ..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు విజయవాడలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న సమయంలోనే మంత్రి సవితమ్మ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఆపత్కాలంలో బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి నిత్యవసర సరుకులను పంపిణీ చేసి వారికి అండగా నిలిచారు.

### 1000 క్వింటాళ్ల బియ్యం పంపిణీకి సిద్ధం చేస్తున్న పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి 1000 క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీకి సిద్ధం చేశారు. ఆ తర్వాత క్రమంలో విజయవాడ వరద బాధిత ప్రాంతంలో పర్యటించి సేవ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు ఆమె తెలిపారు.

### సీఎం సహాయ నిధికి రూ. 2 లక్షల చెక్ అందజేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..



విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మంత్రులు ఇతర ప్రజాప్రతి నిధులతో కలిసి బాధితులను పరామర్శిస్తున్నారు. తన వంతు సహాయంగా సీఎం సహాయ నిధికి రూ. 2 లక్షల చెక్ అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

### ముంపు ప్రాంతాల్లో ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి..

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు తన అనుచర గణంతో వరద ప్రభావిత ప్రాంతాల్లోనే తిష్ట వేశారు. బాధిత ప్రజలను పరామర్శించడంతోపాటు వారి ఆకలి దప్పులు తీర్చేందుకు నడుం బిగించారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ తానే స్వయంగా ఇంటింటికి వెళుతూ ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.


వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి నిత్యవసర సరుకులు అందజేస్తున్న అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### ప్రత్యేక బృందంతో విజయవాడ 40వ డివిజన్లో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి సేవలు..

సేవ కార్యక్రమంలో ఎప్పుడు ముందుండే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ విజయవాడ వరద బాధితుల పరిస్థితిని చూసి చలించిపోయారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు తన బృందంతో విజయవాడ 40వ డివిజన్ లో ఆయన పర్యటించారు. తన బృందంతో కలిసి 60 టన్నుల కూరగాయలు నిత్యవసర సరుకులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధికి 20 లక్షల చెక్ ను సీఎం చంద్రబాబు నాయుడు కి అందజేశారు.




### ఇంటింటికి వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పరిటాల సునీత..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు విజయవాడ వరద బాధితులకు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అండగా నిలిచారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 61వ డివిజన్, శాంతినగర్, మజీద్ ఏరియాలో పర్యటించి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను ఆమె టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ దాసరి దుర్గారావు, డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఉదయశ్రీ యాదవ్ లతో కలిసి పర్యవేక్షించారు. వరద బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పరిటాల సునీత భరోసా ఇచ్చారు.



## కొనసాగుతున్న నర్సుల ఆందోళన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ సర్వజ నాస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వర్తిస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలంటూ స్టాఫ్ నర్సులు చేపట్టిన ఉద్యమం మూడవ రోజు కూడా కొనసాగింది. ఇవాళ కూడా సర్వజనాస్పత్రి ఆవరణలో ధర్నా చేపట్టారు. తమ డిమాండ్లను ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 115తో తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వజనాస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మొత్తం 296 మంది కాంట్రాక్ట్ విధానంలో విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. డీఎస్సీ, రోస్టర్ పాయింట్ల ద్వారా తమను ఎంపిక చేశారన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించామన్నారు. చాలీచాలని వేతనాలతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న తమపై చిన్నచూపు చూడడం తగదన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు అసోసియే షన్ నాయకులు ఆర్ బి పద్మ, లత, శ్రీదేవి, కళావతిశోభ, అనిత, మాట్లాడుతూ.. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించకుండా కొత్తగా భర్తీ చేపట్టటం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా తమ పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించే వరకు ఆందోళన ఆపేది లేదని స్పష్టం చేశారు... హెడ్ సిస్టర్స్ అండ్ రెగ్యులర్ స్టాఫ్ కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్ కి మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో స్టాఫ్ నర్సు శ్రీదేవి, మణికంఠ, మాధవి, పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి ఆరోపణపై విచారణ

### గత సంవత్సరంలో జరిగిన అవినీతిపై ఒక వ్యక్తి జిల్లా అధికారులకు ఫిర్యాదు

**ఫిర్యాదుదారుడి గ్రామానికి చెందిన ఒక ప్రతిపక్ష నాయకుడి నుంచి ఒత్తిళ్లు రావడంతో ఫిర్యాదుదారుడు నేను కాదంటూ వెనక్కి జంకుతున్నట్లు ఆరోపణ**

**పూర్తిగా విచారణ చేసి పై అధికారులకు వివరాలు పంపిస్తాం - డి.ఎల్.డి.ఓ సమిత**






**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** 2023వ సంవత్సరంలో అవినీతి దండిగా జరిగిందని, మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు గోల్మాల్ చేశారని అధికారులు కార్యాలయానికి సమయానికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఒక నెల కిందట ప్రజా ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థలో ఫిర్యాదు చేశాడు. దానిపై డిఎల్‌డిఓ సమిత మరియు తాడిపత్రి ఎంపీడీవో రంగారావు తదితర అధికారులు బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి విచారణకు వచ్చారు. విచారణకు వస్తున్నట్లు ఫిర్యాదుదారుడికి కొన్ని రోజుల కిందటే పలనా రోజు కార్యాలయానికి మీరు తప్పకుండా రావాలని లెటర్ పంపించారు. దాంతో ఆ ఫిర్యాదుదారుడు కూడా కార్యాలయానికి వచ్చారు. అయితే ఆ వ్యక్తి ఫిర్యాదు చేసింది నేను కాదని నా పేరుపై ఎవరో గుర్తు తెలియని వాళ్ళు ఫిర్యాదు చేశారని అధికారులకు తెలిపాడు. దాంతో విచారణకు వచ్చినటువంటి అధికారులు సుమోటోగా తీసుకొని విచారణ చేసినట్లు సమాచారం. అయితే ఫిర్యాదు లో గత సంవత్సరములో మండల అభివృద్ధికి గ్రామ పంచాయతీల అభివృద్ధికి వచ్చినటువంటి నిధులలో గతంలో ఉన్నటువంటి ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు, ఇంజనీరు తదితర అధికారులు అవినీతికి పాల్పడి లక్షల్లో దోచుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఫిర్యాదు చేసిన వ్యక్తిగత నెలలో దర్జాగా అధికారులపై ఫిర్యాదు చేశాడు కానీ ఆ వ్యక్తి యొక్క గ్రామానికి చెందిన ఒక ప్రతిపక్షానికి చెందిన ఒక నాయకుడు నుంచి ఒత్తిళ్లు రావడంతో నేను కాదంటూ తప్పిం చుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఆ ఫిర్యాదు చేసిన వ్యక్తి ఎవరు గతంలో ఎందుకు ఫిర్యాదు చేశాడు మళ్లీ ఇప్పుడు ఎందుకు నేను కాదంటూ తప్పించుకుంటున్నాడు అనేది జిల్లాస్థాయి అధికారులు పూర్తిస్థాయిగా విచారణ చేస్తే వివరాలు తెలుస్తాయి. అయితే విచారణకు వచ్చినటువంటి అధికారులు కూడా విలేకరులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా విచారణ చేస్తున్నారు. ఎందుకోసం వచ్చారు విచారణ ఏమైందని అడగగా పూర్తిగా విచారణ చేసి వివరాలను జిల్లా స్థాయి అధికారులకు తెలుపుతామని డి ఎల్ డి ఓ సమిత తెలిపారు. అయితే గత సంవత్సరంలో మండలానికి ఎంత నిధులు వచ్చాయి. ఎంత నిధులు ఖర్చు పెట్టారు. ఎంత అవినీతి జరిగింది. గతంలో ఎవరెవరు అధికారులు నిధులను గోల్మాల్ చేశారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి ఎవరు? ఇప్పుడు ఎందుకు తప్పించుకుంటున్నాడు. అనేది పూర్తి వివరాలతో రాబోయే కథనంలో సూర్య దినపత్రికలో...

## అనంతపురము రూరల్ తహాశీల్దార్‌గా మోహన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల తహాశీల్దార్‌గా మోహన్‌కుమర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పుష్ప గుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. తహశీల్దార్ మోహన్ కుమర్ గతంలో జిల్లాలో బుక్కరాయ సముద్రం, పుట్లూరు మండల తహాశీ ల్దార్‌గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత 2024 ఎన్నికల విధుల నిమ్మిత్తం కర్నూలు అర్బన్ తహాశీ ల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఎన్నికల అనంతరం తహశీల్దార్ల సొంత జిల్లాలకు బదిలీల నేపథ్యంలో తొలుత కూడేరు తహాశీల్దార్‌గా మోహన్ బదిలీ అయ్యారు. కాని అక్కడ విధుల్లో చేరలేదు. మరలా జిల్లా కలెక్టర్ అనంతపురము రూరల్ మండల తహాశీల్దార్‌గా మోహన్‌కుమర్‌ను బదిలీ చేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం తహాశీల్దార్ మోహన్ కుమర్ మాట్లాడుతూ అనంతపురము రూరల్ మండల ప్రజలకు ఎల్లాప్పుడు అందుబాటు లో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. రూరల్ మండల పరిధి ఎక్కడైనా ప్రభుత్వ భూముల పరిరక్షణ, వంకపోరం భూములను అక్రమించిన, కబ్జాకు పాల్పడిన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

### "సూర్య"వార్తకు స్పందన
## సదాశివన్ కాలనీలో వీధిదీపాలు ఏర్పాటు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నేటిదినపత్రిక సూర్యలో బుధవారం ప్రచురితమైన "సదాశివన్ కాలనీలో వెలగని వీధి దీపాలు" వార్తకు పంచాయితీ అధికారులు స్పందిం చారు. వెంటనే పంచాయితీ సిబ్బందిని కాలనీకి పంపించి సదాశివన్ కాలనీలో ఎక్కడ వీధీ దీపాలు వెలగలేదో అక్కడ విద్యుత్ స్తంభాలకు కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. రాత్రి వేళలో ఇబ్బందులు పడుతున్నామని గుర్తించి వెంటనే వీధీ దీపాలు ఏర్పాటు చేయించిన పంచాయితీ అధికారులకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## వరద బాధితులకు సిపిఐ నగర సమితి విరాళం
### – సిపిఐ జిల్లా కార్యదర్శి సీజాఫర్‌కు నగదు అందజేత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపు మేరకు రాష్ట్రంలో ఉభయగోదావరి కృష్ణాజిల్లాలో వరద బాధితులకు విరాళాల సేకరణ కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలో సిపిఐ నగర సమితి, నగర కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు, చిరు వ్యాపారస్తుల నుంచి దగ్గర విరాళాలు ద్వార సేకరించిన డబ్బులు రూ. 40,965 సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కి బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శిలు రమణ అల్లిపిరా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ... ప్రజల వద్ద నుంచి సేకరించిన విరాళాలను రాష్ట్ర సిపిఐ కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. వరద బాధితుల సహాయార్థం కోసం విరాళాలు అందించిన చిన్న పెద్ద వ్యాపారస్తులకు సేకరణలో స్పందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరద బాధితులకు చీరలు పంపిణీ..

మడకశిర, మేజర్ న్యూస్: విజయవాడలో 55 వ డివిజన్ లో వరద బీభత్సం లో సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఎమ్మెల్యే రాజు తన సొంత నిధులతో 2500వందల మంది మహిళలకు బుదవారం ఆయన చీరలు పంపిణీ చేశారు.వరద ముప్పు కారణంగా సర్వం కోల్పోయి, కట్టు బట్టల తప్ప ఏమీ మిగలనీ వరద బాధితులకు తాను అండగా నిలబడి,మహిళలకు చీరలు అందించడం చాలా సంతోషంగా ఉందని స్థానిక మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ , జాయింట్ కలెక్టర్ , ఎమ్మెస్ బేగ్ , డివిజన్ అధ్యక్షులు జాహిద్ , ప్రధాన కార్యదర్శి శంకర్ , వడ్డాది రమణ, చిన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామారావు, 55 డివిజన్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



## ఓబులదేవరచెరువు మండలంలో కలెక్టర్ పర్యటన



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ మండలంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండల కేంద్రంలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేపట్టి, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి వాటి ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెత్త నుండి సంపద తయా రుచేసి పంచాయతీ లకు ఆదాయ వనరులు పెంచాలని, అలాగే గతంలో లాగా కాకుండా యధావిధిగా ఈ కార్యక్రమం పై దృష్టి సారించాలని అధికారులకు చెప్పా రు. అనంతరం కలెక్టర్ స్థానిక ప్రభుత్వ ఆసు పత్రిని తనిఖీ చేప ట్టారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆస్పత్రి కి వచ్చే రోగులకు సంబంధించి సౌక ర్యాల గురించి సిబ్బం దితో ఆరా తీశారు. అలాగే ఆస్పత్రిలో భవనాలను పరిశీలిం చారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆసుపత్రి అదనపు గదునులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చేవారికి అన్ని రకాల సౌకర్యాలను అందిం చాలని, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. ఆయన వెంట డివిల్పిఓ శివ కుమారి, డిపిఆర్ఓవేలాయుధం, వైద్యాధికారి కమల రోహిత్ పంచాయతీ కార్య దర్శి, రామలింగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఉత్సాహభరితంగా వాజ్‌పేయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డిటి మైదానంలో ఆరవ రోజు కూడా శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహపూరితంగా కొనసాగాయి. మొదటి మ్యాచ్ ఎగ్ రైస్ పిటిపి కి దొరగి 11 టీం మధ్య జరిగిన మ్యాచ్లో దొరగి 11 టీం మీద ఎగ్ రైస్ పిటిపి టీం 76 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండవ మ్యాచ్ రఘు 11 సికేపల్లి టీం కి స్పార్టెన్స్ టీం కి మధ్య జరిగిన మ్యాచ్లో రఘు 11 సికేపల్లి టీం మీద స్పార్టెన్స్ టీం ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ సూపర్ కింగ్స్ పెనుకొండ టీం కి మేడాపురం కింగ్స్ టీం మధ్య జరిగిన మ్యాచ్లో సూపర్ కింగ్స్ పెనుకొండ టీం మీద మేడాపురం కింగ్స్ టీం ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ స్పార్టెన్స్ పెనుకొండ టీం కి ఇండియన్ 11 కేటిసి టీం కి మధ్య జరిగిన మ్యాచ్లో స్పార్టెన్స్ పెనుకొండ టీం మీద ఇండియన్ 11 కేటిసి టీం ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఐదవ మ్యాచ్ దుర్గ 11 టీం కి దంపేట్ల టీం కి మధ్య జరిగిన మ్యాచ్లో దుర్గ 11 టీం మీద దంపేట్ల టీం 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ ఆరు మ్యాచుల్లో తమ ప్రతిభను చూపిన ఎగ్ రైస్ టిపిటి టీం బాబావలి, స్పార్టెన్స్ పెనుకొండ గుండు, మేడాపురం కింగ్స్ నరేష్, ఇండియన్ 11 కేటిసి శివప్రసాద్, దంపెట్ల హరికృష్ణ అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్, మంత్రి పిఏ మల్లికార్జున, బిజెపి నాయకులు , డి చెర్లోపల్లి నారాయణస్వామి, జింక చంద్ర, సాకే ఓబ్లేస్, బిల్లే శ్రీనివాసులు, మిరియాల అంజి పాల్గొన్నారు.

## వరద బాధితులకు సత్యసాయి ట్రస్టు చేయూత
### – పాల్గొన్న 600 మందిసేవాదళ్ సభ్యులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : విజయవాడలో వరదలతో అతలాకుతలమై సర్వం కోల్పోయిన వరద బాధితులకు సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాదళ్ సభ్యులు విస్తృతంగా పాల్గొని నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బుధవారం సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ తో పాటు ట్రస్టు సభ్యులు, సేవాదళ్ సభ్యులు ఒక్క రోజులోనే 7వేల కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి తమ సేవా నిరతిని చాటుకున్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో వరద బాధితులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ట్రస్టు ముందుకొచ్చి బాధితులకు బియ్యం, చింతపండు, ఉప్పు, మినప పొడి, ఉల్లి, ఎండుమిరప, టీ పొడి, పసుపు, వంటనూనె, సబ్బులు, కొబ్బరి నూనె, బిస్కెట్లు, నీటి బాటిల్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. వీటిని ప్యాకింగ్ చేయడానికి 300 మంది మహిళా సేవా సభ్యులు పాల్గొన్నట్లు ట్రస్టు వర్గాలు తెలిపాయి. ఆర్ జె రత్నాకర్ తో పాటు విజయవాడ ఎంపీ, ఎమ్మెల్యే కేశినేని శివనాథ్, బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడలోని న్యూ రాజీవ్ నగర్, పాత రాజీవ్ కాలనీ, కొత్తపేట, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో నిత్యవసర వస్తువులు పంపిణీలో పాల్గొన్నారు. దేశంలో ఏ ప్రాంతంలోనైనా విపత్తులు సంభవించినప్పుడల్లా సాయి సేవా సభ్యులు సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ముందు ఉంటారు. భారీగా నష్టపోయి న ఉభయ రాష్ట్రాలలోని జిల్లాల వారీగా ఆపన్న హస్తం అందించి తమ శక్తి వంచన లేకుండా ఆదుకుంటామని ట్రస్టు వర్గాలు పేర్కొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంత కస్టమర్లకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సహాయం

అనంతపురం మేజర్ న్యూస్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ ప్రకటించిం ది. ఈ మేరకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు. బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయిందన్నారు. కస్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన సమర్థవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందన్నారు. కస్టమర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడిందన్నారు.

అవాంతరాలు లేకుండా క్లెయిమ్ ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడా ్డయన్నారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, సులభమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియంజ్ తన కస్టమర్లకు షేర్ చేసిన ఎస్ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

# ముగిసిన గణేష్ నిమజ్జన వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెలలో వినాయక చవితి వేడుకలు కుటుంబ పరంగా బంధువులు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం పట్టణములో పలు వార్డుల్లో అధిక సంఖ్యలో వినాయక చవితి విగ్రహాలను కూడా పెట్టడం జరిగింది. ఐదవ రోజుతో నిమజ్జన కార్యక్రమాలు ముగిశాయి. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ సిబ్బంది నిమజ్జన కార్యక్రమం పై సమర్థ పర్యవేక్షణ చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రజల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జనం కోసం మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి, రెండు పెద్ద క్రేన్లను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, వీధుల్లో పోలీసుల పర్యవేక్షణ చేపట్టారు. ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు, ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టారు. పోలీసు శాఖ, వైద్య, విద్యుత్తు, మరియు ఇతర విభాగాల అధికారులు ఏ చిన్న సమస్య తలెత్తకుండా పనులు పూర్తి చేసారు. మంత్రి కార్యాలయ సిబ్బంది, నిమజ్జన కార్యక్రమం సక్రమంగా సాగేలా అత్యవసరమైన సమస్యలను వెంటనే పరిష్కరించారు. చెరువు సమీపంలో క్రేన్లను ఏర్పాటు చేసినందుకు, నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించినందుకు ధర్మవరం ప్రజలు మంత్రికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్, మంత్రి పిఏ మల్లికార్జున, కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**-రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి...**

**- హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్**



**రామగిరి మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితులలో వేరుశనగ కంది పంటలు సాగు చేయని రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామగిరి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రైతు భరోసా కేంద్రంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రత్యామ్నాయ సాగు కోసం ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై ఉలవలను అందిస్తోందని ఈ మంచి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అవసరమైన రైతులు ఆయా పంచాయతీల్లోని రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, రైతు సంఘం ఉపాధ్యక్షుడు పూజారి అక్కులప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు ,కొత్తపల్లి రఘువీర చౌదరి, మనోహర్, క్రాంతి, వై సురేష్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ప్రభుత్వ కార్యాలయ ఆవరణం పచ్చదనంతో ఉండాలి**

**-ఓడిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి శాతం పెరగాలి**

**-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల ప్రధాన కేంద్రంలో రాగిగుంట చెరువు సమీపమున చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పరిశీలించారు, తడి చెత్త పొడి చెత్త ఎలా సేకరిస్తున్నారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గోరంట్ల గ్రేడ్ వన్ పంచాయతీగా ఉన్నందున గ్రామ సచివాలయం సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది అందరు కలసికట్టుగా చెత్త రహిత గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీలకు ఆదాయం వచ్చే వనరుగా ఈ సంపద కేంద్రాన్ని తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జీవితంలో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్వచ్ఛత ప్రతి ఒక్కరు బాధ్యతని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. అనంతరం హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ద్వారా పంపింగ్ యంత్రాన్ని పరిశీలించారు. గోరంట్ల పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించారు. అనంతరం ఆమడగూరు నందు చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాడు పారేసిన ప్లాస్టిక్ నుంచి విముక్తిని కలగ చేద్దాం తెలిపారు. వాడి పారేసిన ప్లాస్టిక్ అది మట్టిలో కుప్పలలో పొగ అవుతుంది వర్షపు నీటిలో కొట్టుకుపోయి నదులలో కలుస్తుంది కొన్నిసార్లు పశువుల/ ఆవుల కడుపులోకి వెళుతుంది. ఒకసారి వాడి పారేసి ప్లాస్టిక్ వల్ల కలుషితం అవుతున్నాయి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలు అన్నిటిని ఈ సంపద కేంద్రాలలో నిల్వ ఉంచి వాటిని విక్రయించాలని తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరు విస్తృతంగా ప్రజలకు సేవలు అందించాలి. ప్రభుత్వం ఇచ్చిన యూనిఫారం కచ్చితంగా ధరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వ్యవసాయ గోదామును పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని హెచ్చరించారు. రెండు నెలల కాలంలో ఈ కార్యాలయానికి వస్తానని అప్పుడు ఇక్కడున్న అన్ని కార్యాలయాలన్నీ పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు, వెలుగు కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం మహమ్మాదాబాద్ చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. ఓడి చెరువు నందు ఆకుతోటపల్లి నందు చెత్త సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. సిబ్బందిని తడి చెత్త, పొడి చెత్త, ఎలా సేకరిస్తున్నారన్న వివరాలను ఆరా తీశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఓపి శాతం పెరగాలని సిబ్బందిని హెచ్చరించారు, ఇక్కడున్న ప్రభుత్వ కార్యాలయాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారుల ఆదేశించారు. త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం బాబురావు ఈవో, ఎంపీడీవో గుప్తా, పి సురేష్, గంగిరెడ్డి, ఎంపీడీవో మునిప్ప, చంద్ర, ఏపీఎం గోపాల్, ఏపీవో అమరావతి, పంచాయతీరాజ్ శాఖ అధికారి గుప్తా, ఆర్డబ్ల్యూఎస్ అధికారి అనిల్, వ్యవసాయ అధికారి వెంకటరమణ, అమర్నాథ్ రెడ్డి, వైద్యాధికారి భాను ప్రకాష్, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



**ధర్మవరం, మేజర్ న్యూస్:** పట్ట ణంలోని మోడల్ కాలేజ్లో బుధ వారం శక్తి మైత్రిమహిళా సంఘం ఆద్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐ వీ, ఎయిడ్స్ పై అవగాహన సద స్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ... హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలా సమాజంలోకలిసి సంబంధం గురిం చివివరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ కాలేజ్ ప్రిన్సిపల్ పద్మశ్రీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు మానుకోండి..

**-టిడిపిపై బురద చల్లితే సహించం..**

**-టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్**



**రామగిరి మేజర్ న్యూస్:** అసత్య ప్రచారాలు మానుకొని నికార్సయిన రాజకీయాలు చేయండి అని రామగిరి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ ధ్వజమెత్తారు. ఇటీవల సుద్దగుంటపల్లి గ్రామంలో ఒక వ్యక్తి తుపాకీతో హల్చల్ చేసిన సంఘటన మనకు తెలిసిందే ఈ సంఘటనపై స్పందిస్తూ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి ప్రసాద్ మండల టిడిపి నాయకులు కలిసి రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సుద్దుకుంటపల్లి గ్రామంలో గంగాధర అనే వైసిపి పార్టీ కార్యకర్త తుపాకీతో హల్చల్ చేస్తే నిందితుడిని టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి అంటూ ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని వారు ఖండించారు. వారి వ్యక్తిగత సమస్యలను టిడిపి పార్టీ పార్టీకి అనుసంధానం చేయడం, టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి అని పరిటాల అనుచరుడు అని ప్రచారం చేయడం సమంజసం కాదని వారు తెలియజేశారు. గన్ తో హల్చల్ చేసిన వ్యక్తికి టిడిపి పార్టీకి ఎటువంటి సంబంధం లేదని వారు తెలియజేశారు. అనవసరంగా టిడిపి ప్రభుత్వం పై బురద చల్లితే సహించబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, రామగిరి హక్కులప్ప, సుద్దుకుంటపల్లి విజయ్ కుమార్ నాయక్, రామగిరి పేపర్ శ్రీన, కుంటిమద్ది మాజీ సర్పంచ్ ఇటుక నల్లప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ ,చంద్రమౌళి ,రఘురాములు, చంద్ర, చంద్ర నాయక్, చిట్టి గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రముఖ వ్యాపారవేత్త ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రియాంక నగర కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి రజిని బాబు (50) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలకు వెళితే... ప్రియాంక నగర్ లో నివాసముంటున్న రజిని బాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు. ఇతని కుమారుడు మణిపాల్ గత ఏడాది వినాయక చవితి పండుగ రోజు ఈతకు వెళ్లి మృతి చెందాడు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కుమారుడు చనిపోవడంతో తరచూ తీవ్ర మనో వేదనకు గురి అయ్యేవాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల ద్వారా వన్ టౌన్ పోలీసులు సమాచారం అందుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని యొక్క భార్య రామాంజనమ్మ ఆ గలిలో ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుంది. తదుపరి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రజిని బాబు మృతి చెందడంతో కుటుంబం తీవ్ర దుఃఖానికి లోనయింది.

## గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదికగా ఆత్మీయ సమ్మేళనం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలానికి చెందిన సాహితీ సాంస్కృతిక కళా రంగాల వారిని ప్రోత్సహించాలనే తలంపుతో నూతనంగా ఏర్పాటు చేసిన గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక సమూహం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ గల వారిని ఒక వేదిక పైకి తీసుకురావాలనే ఆలోచనతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ఎస్ పి వి ఎమ్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15వ తారీఖు ఆదివారం రోజున ఉదయం పది గంటలకు కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో సాహిత్యం, సాంస్కృతిక రంగం టెలీ ఫిల్మ్ నృత్యం మరియు సేవా రంగం ఇలా వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని ఈ వేదిక పైకి తీసుకురావాలనే ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆయా రంగాలపై అభిలాష కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్య నిర్వాహకులు రచయిత నరెద్దుల రాజారెడ్డి, ఇ సుధాకర్, దేవాంగం జగదీశ్వర్ తెలియజేసారు.

## ప్రశాంతంగా కొనసాగిన వినాయక నిమజ్జనం



నల్లమాడ, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నల్లమాడలో గణేష్ నిమజ్జనం ఉత్సవ వేడుకలను బుధ వారం ప్రశాంతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రధాన వీధుల్లో గణేశుని భక్తులు ఐదు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించారు ఆయా వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్య క్రమాలు నిర్వహిం చడం జరిగింది. యువత కేరింతలతో, డప్పు వాయిద్యాల నడుమ ఉత్సాహంగా వైయస్సార్ సర్కిల్ నుంచి బీసీ హాస్టల్ వరకు వినాయకుడి శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. తమ ఇష్టదైవమైన గణనాథుని చివరగా వీడ్కోలు పలికేందుకు భక్తులు పోటీపడి ఉత్సాహంగా చిందు లు వేశారు. అనంతరం మండ లంలోని బొగ్గలపల్లి జమాల్ ఖాన్ పెద్ద చెరువులో నిమజ్జన కార్యక్రమాన్ని కొనసా గించారు. చివరిసారిగా బొజ్జ గణపయ్యలను చూసి కాయ కర్పూరం సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా వినాయక విగ్రహాల వద్ద లడ్డు వేలం పాటలను నిర్వహించారు. గంగ సినిమా హాల్ ప్రక్కన ఉన్న వినాయక మండ పంలో వెంకటయ్య అనే భక్తుడు 9200 వేలం పాట పాడి లడ్డూను దక్కించు కున్నారు. ఆ వేలం పాటలో నరసింహ య్య డీలర్ బాబు, చంద్ర, కిషోర్ ఉన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



తనకల్లు, మేజర్ న్యూస్ : పౌష్టికా హారం తీసు కోవడం వల్ల ప్రతి ఒక్క రూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వై జర్ లక్ష్మీదేవి పేర్కొ న్నారు. మండలంలోని మల్లి రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పెద్దపల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఘనంగా పౌష్టిక ఆహార మాసో త్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూప ర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ గర్భవ తులు, బాలింతలు ప్రతిరోజు గుడ్లు, పాలు, ఆకుకూరలు, కూరగాయలు పండ్ల, చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహా రాన్ని తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలతో పాటు ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే ఇవ్వాల న్నారు. 6 నెలల నుండి మూడు సంవత్సరాల వరకు అంగనవాడిలో లభించే బాలామృ తమును పిల్లలకు ప్రతిరోజు ఇవ్వడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భవతుల రక్తహీన తను అధిగమించ డానికి ఆకుకూరలు, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాల న్నారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో నుంచి కోడిగుడ్లు, పాలు ,వంటి పోషకా హారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహార పదార్థాలను వాటి ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సత్యనారాయణ, అంగన్వాడి కార్య కర్తలు శోభ, పద్మావతి, భాగ్యమ్మ, సుశీలమ్మ, సుజాత, స్వరూప, ఈశ్వరమ్మ, రెడ్డమ్మ, సాయి లక్ష్మి, అమరావతి, ఆదిలక్ష్మి గర్భవతులు, బాలిం తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక విగ్రహ ఊరేగింపు



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామం లో బుదవారం వినాయక చవితి ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు .వేడుకల లో భాగంగా 5వ రోజు కావడంతో వినాయక విగ్రహానికి గ్రామస్తులు భక్తీ శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు .అనంతరం వినా యకుని భక్తి పాటలు,భజన గీతాల తో యువకులు,గ్రామ ప్రజలు ఆనందంతో నృత్యాలు చేస్తూ,ఆనందోత్సాహాలతో మధ్య ఘనంగా ఊరేగింపు కార్యక్రమం చేపట్టా రు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ,ప్రజలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## బై బై గణేశా...

### - వైభవంగా గణేష్ నిమజ్జనం -గంగ ఒడిలోకి గణనాథుడు



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో గత నాలుగు రోజులుగా భక్తజనం నుంచి విశేష పూజలు అందుకున్న గణనాథుడు ఐదవ రోజు బుధవారం గంగ ఒడిలోకి చేరాడు. డీజే చప్పులతో, సాంస్కృతి నృత్యాలు, మధ్య రంగులు జల్లుకుంటూ కోలాహలంగా భక్తులు జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నిమజ్జన శోభ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరై టెంకాయ కొట్టి నిమ జ్జోత్సవాలు ప్రారంభించారు. అనంతరం ప్రజలతో కలిసి నడుస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. చుట్టుపక్కల ప్రాంత భక్తజనం నిమజ్జోత్సవాలు తిలకించడానికి భారీ ఎత్తున తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంతర్జాల మోసాల బారిన పడకుండా బాల్యాన్ని కాపాడాలి

### - ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** అంతర్జాల మోసాలు, నేరాల ఊబి నుండి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. సైబర్ గ్రూమింగ్ అంటే ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఆన్లైన్‌లో పిల్లలు ఎమోషనల్ అయ్యే విధంగా మాట్లాడటం, వికృత చేష్టలు చేయడం,బూత్ చిత్రాల ద్వారా రెచ్చకొట్టే ప్రయత్నం చేయడం,టెక్స్ట్ సమాచారాన్ని పంపి పిల్లలతో కనెక్షన్‌ని ఏర్పరచుకుని లైంగిక దోపిడీకి సంబంధించి వారి నమ్మ కాన్ని పొంది లోబరుచుకునేలా ప్రవర్తించడం, అపరిచిత వ్యక్తులతో ఆన్లైలో అతి త్వరగా స్నేహపూర్వకంగా ఉండటం, వ్యక్తిగత సమాచారం కోసం అడగడం లేదా అనుచి తమైన సందేశాలను పంపడం వంటి సంకేతాలు చేయడానికి ప్రయత్నం చేస్తే పిల్లలు తమని తాము ఎలా రక్షించుకోవాల నే సందేహాలను తీర్చడానికి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు జిలా బాలల పరిరక్షణ సమితి సంయుక్తంగా ఏర్పాటుచేసిన సమావేశము పుట్టపర్తి మండల సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భం గా వారికి సైబర్ నేరాలు మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం,కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల్లో పని చేసే మహిళా పోలీసులు, సీఆర్పీలకి, యువతకు ఆన్లైనులో జరిగే అనర్థాలు గురించి తెలియచేసారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, జిల్లా కోఆర్డినేటర్ యస్ యస్ -ఆలేస్కో ఆనందబాబు,లలిత జండర్ ఎపియం డీఆర్డీఏ పాల్గొని పిల్లలను ఆన్లైనులో ఎలా ప్రొటెక్ట్ చేసుకోవచ్చు అనే వాటి గురించి వివరించారు. మహిళా పోలీసులు, సీఆర్పీలు తరుచుగా స్కూల్స్ పర్యవేక్షణ చేస్తూ ఉంటారు కాబట్టి వారికి ఆన్లైనులో పిల్లలు ఎలా ఉండాలి ,ఎలా ఉండకూడదు అనే విషయాల పట్ల విషయ పరిజ్ఞానం పెంపొందించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆన్లైనులో పిల్లలు పెద్దలు ఎలా ఉండాలి, డిజిటల్ పేమెంట్, లావాదేవుల విషయంలో ప్రజలను ఏ విధంగా అప్రమత్తం చేయాలనే అంశాలను తెలియజేశారు. టెక్స్టింగ్ నుండి సెక్స్టింగ్ లోకి దించే క్రమంలో తీసుకోవా ల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు సైబర్ గ్రోమింగ్ బెదిరింపులకు లొంగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మనీ ప్రదేశాల్లో ఉద్యోగులు లైంగిక వేధింపులు ఏ విధంగా ఉంటాయని అంశాలను క్లుప్తంగా వివరించారు. వీటికి సంబంధించిన ప్రశ్నలు సమాధానాలతో కూడిన కరదీపికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీ ఐ ఎఫ్ జిల్లా ప్రతినిధి కొండప్ప, జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళి,నాగలక్ష్మి, శిశుగృహ మేనేజర్ సునీత ,సోసియల్ వర్కర్ ఆనంద్,వనజాక్షి, యూత్ అంబాసిడర్లు దేదీప్య,షెహతజ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నీటి చౌర్యాన్ని అడ్డుకున్న టిడిపి నాయకులు

### - చెరువు నీటిని రోడ్డుపనులకు ఉపయోగిస్తే సహించేది లేదు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల చెరువు నీటి చౌర్యాన్ని టిడిపి నాయకులు అడ్డుకున్నారు. చెరువు నీటిని రోడ్డుపనులకు ఉపయోగిస్తే సహించేది లేదని శింగనమల మండలంలోని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. వివరాలోకి వెళితే అనంతపురం జిల్లాలో అతిపెద్ద చెరువుగా శింగనమల చెరువుకు పేరుంది. చెరువుకు ఎక్కువ శాతం నీరు వర్షాధారంతోనే వస్తోంది. దాదాపు ఎడాది నుండి చెరువులో నీరు అంతంత మాత్రమే వుంది. ఉన్న కాస్తా నీటిని ఎస్ఆర్సీ సంస్థ వారు నిర్వహిస్తున్న అనంతపురం అమరావతి సిక్స్ వే రోడ్డు పనులకు ఎటువంటి అనుమతులు లేకుండా నీటిని వాడుతున్నారని టిడిపి నాయకులు విమర్శలు చేయడం జరిగింది. శింగనమల మండల టిడిపి నాయకులు, మండల రైతుల ఆధ్వర్యంలో చెరువు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎటువంటి అనుమతులు లేకుండా నీటిని రోడ్డుకు తోలుతున్న ట్యాంకర్లను వారు అడ్డుకోవడం జరిగింది. పర్మిషన్ లేకుండా రోడ్డు పనికోసం నీటిని తోలుతున్న ట్యాంకర్లను చెరువు వద్దనుండి పంపివేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆయకట్టు రైతులు తమ పంటకు నీరు అవసరమని అలాగే మత్స్యకారులకు చెరువులో నీరు లేకపోతే ఇబ్బంది పడతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న నీటిని ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తే ఇబ్బంది కలుగుతుందని వారు తెలియజేశారు.

## కోడిపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడిపల్లి గ్రామ పంచాయతీ లో వినాయక నిమజ్జనం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందు లో కోడిపల్లి యువత సీత ,రామ, లక్ష్మణ, ఆంజనేయ,శివ,పార్వతి వేశాధారణ లో పాల్గొని ఆదర్శం గా నిలిచారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ కు కోడిపల్లి గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ,వివిధ వేష దారణాలతో ఘనంగా స్వాగతం పలికి ఆయనకు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు .అనంతరం వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలునిర్వహించారు. అదేవిదంగా కోడిపల్లి ఎస్సి కాలనీ లో వినాయక నిమజ్జనం కార్యక్రమం లో పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కోడిపల్లి ఎంపిటిసి కె ఎన్ గంగాధర్, రాజశేఖర్ రెడ్డి, సతీష్, దుర్గా నాని, కోడిపల్లి గ్రామ పెద్దలు, పూజలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : కోటా సత్యం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా సత్యం పేర్కొన్నారు. బుధవారం ఆయన స్వగృహం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందుకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో గత సార్వత్రిక ఎన్నికలలో గణనీయంగా పార్టీని ప్రజలు గెలిపించి ఆదరించారన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా, నియోజకవర్గాలు, డివిజన్, మండల స్థాయిలలో కమిటీలు వేసి పార్టీ బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ పుట్ల గంగాద్రి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు



# వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట





**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని పెద్ద ఎత్తున వినాయక విగ్రహ ప్రతిమలను భక్తులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. బుధవారం వినాయకుడి నిమజ్జన శోభయాత్ర ప్రారంభం కాగా.. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శోభాయాత్రలో పాల్గొన్నారు. మొదటగా లక్ష్మీనరసింహస్వామి ఆల యం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జమ్మికుంట మొదటగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొనడం జరిగింది. అనంతరం శోభాయాత్ర ప్రారంభ కాగా ఎమ్మెల్యే కందికొండ శోభాయాత్ర ప్రారంభ కాగా ఎమ్మెల్యే కందికుంట ముందుండి యాత్రలో పాల్గొన్నారు. పట్టణవాసులు ఎమ్మెల్యే కందికుంటతో సెల్ఫీలు దిగడానికి ఎగబడ్డారు. ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ఎంతో సంతోషంగా యాత్రలో పాల్గొని ప్రజలను సైతం ఉత్సాహపరి చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, యువమోర్చా రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, ఎన్‌పి కుంట, గాండ్లపెంట,
విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం,
రొళ్ల, గుడిబండ, అగళి

# కొసరు ఇవ్వకపోగా.. అసలుకే కోత!

**– 50 కిలోల బస్తాకు మూడు కిలోల వరకు తక్కువ తూకం – సక్రమంగా నిత్యవసర సరుకులను అందించలేని దుస్థితి**




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనల మేరకు స్టాక్ పాయింట్ నుండి చౌక దుకాణా లకు సరఫరా చేసి బియ్యం బస్తాలకు సంబంధించి క్వింటాలకు సుమారు 600 గ్రాముల బియ్యం అదనంగా ఇవ్వాల్సి ఉండగా, ఒక్కో 50 కేజీల బస్తాలు మూడు కేజీల వరకు తక్కువ తూకాలు వస్తున్నా యని, వాటిని ఎలా పంపిణీ చేయాలని తక్కువ వచ్చిన తూకాలు తమ తలకు చుట్టుకుంటాయని మండల వ్యాప్తంగా చౌక దుకాణాలను పర్యవేక్షిస్తున్న రెవెన్యూ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా చౌక దుకాణాలను అధికా రపక్ష నాయకులు డీలర్లుగా నిర్వహిం చడం జరుగుతోంది. వారి హయాంలో స్టాక్ పాయింట్ నుండి తక్కువ తూకాలు వస్తున్న వారు ఏదో విధంగా నెట్టుకు రావడం, స్టాక్ బఫర్ ఉన్నట్లు చూపేవారు. ప్రస్తుతం మండలంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా నూతన డీలర్ల నియామకం చేపట్టకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులకు గురికా కూడదని ఆలోచనతో చౌక దుకాణాలలో నిత్యవసర సరుకుల పంపిణీ తాత్కాలికంగా గత మూడు నెలలుగా రెవిన్యూ సిబ్బంది సహకారంతో పంపిణీ చేస్తున్నారు. చౌక దుకాణ పరిధి లోని కార్డుదారుల సంఖ్య కనుగుణంగా బియ్యం స్టాక్ ను సరఫరా చేయడం జరుగుతుంది. వచ్చిన స్టాక్ లో ఒక్కో బస్తాకు సుమారు మూడు కేజీల వరకు తక్కువ రావడం వలన కారుదారులందరికీ సక్రమంగా నిత్యవసర సరుకుల ను అందిం చలేని పరిస్థితి నెలకొందని, ఒక దుకాణానికి 100 బస్తాలు వచ్చిన వాటిలో 300 కేజీల వరకు తక్కువ రావడంతో వాటిని లబ్ధిదారులకు ఎలా అందించాలో తెలి యని పరిస్థితి నెలకొం దని వారన్నారు. వచ్చిన స్టాకు వివరా లకు పంపిణీ చేసిన వివరాలకు వ్యత్యా సాలు రావడం వలన వాటిని ఎలా సరిచే యాలో తెలియడం లేదని వారు వాపో యారు. వందమంది కార్డుదారుల కోసం కేటా యించిన బియ్యం 80 శాతం మందికి మాత్రమే అందించాల్సిన పరిస్థితి నెలకొందని మిగిలిన 20 శాతం మందికి సమాధా నాలు చెప్పలేక సతమతమవుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల పేరకు వచ్చిన స్టాకు అందించిన సరఫరాకు తేడాలు ఉన్న సంబం ధిత వ్యక్తులపై చర్యలు తీసుకొని అవకాశం ఉంద న్నారు. స్టాక్ పాయిం ట్ నుంచి వచ్చి కోటాలోని తక్కువ తూకాలు రావడంతో గత్యంతరం లేని స్థితిలో వాటి వివరాలను సంబం ధిత రెవెన్యూ అధికా రులు దృష్టికి తీసుకొని వెళుతున్నట్లు వారు తెలిపారు. గతంలో అధికార పక్ష నాయ కులు తక్కువ స్టాక్ వస్తున్న వాటిని ఏదో విధంగా సర్దు కొనేవా రని, కార్డుదారులకు తక్కువతూకాలతో బియ్యం అందించే వారిని తద్వారా వారు వాటిని సరిచేసుకునే వారన్నారు, వీలుకా నిచో బఫర్ చూపే వారన్నారు. రాము రెవిన్యూ సిబ్బంది కనుక తాము తక్కువ దూకాలు ఇచ్చినట్లు లబ్ధిదారులు ఫిర్యాదు చేసిన తమ ఉద్యో గాలకి ఎసరు వచ్చే ప్రమాదం ఉందని వారన్నారు. సంబంధిత దుకా ణంలోని కార్డుదారుల సంఖ్యకు అనుగుణం గా సరి అయిన తూకా లతో బియ్యం వచ్చిన అందరికీ అందించే అవకాశం ఉంటుంది. తక్కువ తూకాలతో వచ్చిన నిర్వాహకులపై భారం పడి అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితి చౌక దుకాణాలలోనే కాక, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలోను నెలకొని ఉంది, తూకాలు తక్కువ వస్తున్న ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో వారు ఉన్నారు. ప్రభుత్వం వీటిని గమనించి తగు చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జేఎన్టీయూఏ ఫలితాలు విడుదల

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో జులై నెలలో నిర్వహించిన పరీక్షలు బి.టెక్ మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ, బీ.టెక్ మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ,.బీ.టెక్ నాల్గవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ. ఫలితాలు, ఎంబీఏ ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21), (ఆర్ 17) సప్లిమెంటరీ ఫలితాలు ఎంసీఏ ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21), (ఆర్ 20) సప్లిమెంటరీ ఫలితాలు, ఎం ఎస్ సి నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎం ఎస్ సి నాలుగవ సెమిస్టర్ (ఆర్ 20) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యు యేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ ఎస్. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.



# వినాయక శోభాయాత్రలో ఎమ్మెల్యే దగ్గుపాటి..

**– సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న మండపం వద్ద ప్రత్యేక పూజలు – అనంతరం శోభాయాత్ర ప్రారంభం.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగిన వినాయక నిమజ్జన శోభాయాత్రలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి.. నిమజ్జన యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ శోభాయాత్రను వీక్షించేందుకు భారీ స్థాయిలో జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ వారు 42ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తుండటం గొప్ప విషయమన్నారు. వినాయకుని మహత్యం, విశిష్టలతో పాటు పురాన ఇతిహాసాలను ప్రజలకు తెలియజేసేలా ప్రతి ఏటా భిన్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వీరు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మరోవైపు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గాంగారామ్, మాజీ మేయర్ స్వరూప, బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, వినాయక ఉత్సవ కమిటీ నాయకులు పరుచూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పేరూరులో ఉచిత గుండె వైద్య శిబిరం

**-ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి...**

**- డాక్టర్ రామ్మోహన్ చౌదరి**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, టిడిపి ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మరియు పరిటాల సిద్ధార్థ ఆధ్వర్యంలో నేడు ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు డాక్టర్ రామ్మోహన్ చౌదరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారి సహాయంతో నేడు మండలంలోని పేరూరు డ్యామ్, జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, కావున ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా కానీ గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న వారు కళ్ళు తిరగడం ఆయాసం కాళ్లు వాపు రావడం ఇలాంటి లక్షణాలతో బాధపడుతున్న వారు కూడా ఈ వైద్య శిబిరానికి హాజరై చికిత్స తీసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు .అలాగే మార్క్ హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం కూడా అందుబాటులో ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు . ఈ ఉచిత గుండె వైద్య శిబిరం క్యాంపు నిర్వహణను మండల కన్వీనర్ సుధాకర్ ,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

# సీఐ, ఎస్ఐలను కలిసిన రజక సంఘం నాయకులు





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని రజక సాధికార కమిటీ సభ్యులు టిడిపి రజక సాధికార కమిటీ హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి ఆధ్వర్యంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టినటువంటి ధర్మవరం అర్బన్ వన్ టౌన్ సిఐ శ్రీ నాగేంద్ర ప్రసాద్ , టూ టౌన్ సిఐ శ్రీ రెడ్డప్ప , రూరల్ సిఐ ప్రభాకర్ , ఎస్సై శ్రీ నరేంద్ర లను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు అందజేశారు. రజకుల సమస్యల మరియు వారిపై జరుగుతున్న దాడులు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయా సిఐ లు , ఎస్సైలు స్పందిస్తూ ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు గాని , అసాంఘిక కార్యకలాపాలు గాని మీ దృష్టికి వస్తే ఆ సమాచారాన్ని మాకు తెలియజేస్తే వాటిని చట్టపరంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని నారాయణ స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకులేటి నరసింహులు , గంగమ్మ గుడి అధ్యక్షులు కృష్ణాపురం మస్తానప్ప , మాల్యావంతం వెంకటేశులు , గోట్లూరు రామకృష్ణ ,కొత్తకోట రామంజి, గంగరాజు , వెంకట్ రాముడు ,రాధాకృష్ణ, రమేష్ , గణేష్, తుంపర్తి వెంకటేష్ , అక్కులప్ప , శ్రీనివాసులు , నాగరాజు , భాస్కర, కళ్యాణ్, నారాయణస్వామి, కృష్ణ, రామాంజనేయులు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు..

# కర్ణాటక మద్యం తరలించిన ముద్దాయికి 3సంవత్సరాలు జైలు శిక్ష

**-రూ.2లక్షలు జరిమాన**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కడప జిల్లా సింహాద్రిపురం మండలం, సింహాద్రిపురం గ్రామానికి చెందిన షేక్ నూర్ మొహమ్మద్ బాష అను అతను 18.07.2020న ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా కర్ణాటక రాష్ట్ర తయారీ మద్యంను తరలిస్తుండగా అప్పటి గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ స్పెక్టరు జె జయ నాయక్, మరియు వారి సిబ్బంది, ముద్దాయిని పట్టుకుని గోరంట్ల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, ముద్దాయిని రిమాండుకు పంపి, 26.07.2021 వ తేదిన పెనుకొండ కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. అనంతరం పై కేసులో విచారణలో భాగంగా గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు బి శేఖర్ ఆద్వర్యంలో గోరంట్ల పోలీసు స్టేషన్ కోర్ట్ పిసిఎస్ కరుణాకర్ రెడ్డి మరియు భాస్కర్ సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగ, పెనుకొండ కోర్టు ఎపిపి శ్యామల వాదనలు వినిపించగా, ముద్దాయి చేసిన నేరము రుజువు అయినందున బుధవారం పెనుకొండ పిఆర్ఎల్. జూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి బొజ్జప్ప ముద్దాయి అయిన షేక్ నూర్ మొహమ్మద్ బాషకు 3 సం జైలు శిక్ష మరియు రూ.2,00,000లు జరిమాన విధించారని గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు బి శేఖర్ తెలిపారు.

# ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకై పోరాడుదాం

**- ఏఐవైఎఫ్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఈ నెల సెప్టెంబర్ 20 నుండి 22 తేదీ వరకు విజయవాడలో జరిగే వర్క్ షాప్ ను జయప్రదం చేయలని ఏఐవైఎఫ్ పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ మాట్లాడుతూ వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం 10 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, గతంలో రాజకీయ ఒత్తిళ్లలో రాజీనామా చేసిన ప్రతి ఒక్కవాలంటీర్ను కొనసాగించాలని, గౌరవ వేతనం బకాయిలు చెల్లించాలని, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ అవార్డు సచివాలయాల వాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని, ఈ సమస్యలపై ఈ నెలలో జరిగే వర్క్ షాపుల్లో ఈ సమస్యలపై చర్చించి వాలంటీర్ల సమస్యల కోసం ఉద్యమిస్తామని అన్నారు. అదేవిధంగా మన దేశ భవిష్యత్తు కీర్తి తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది. రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపన కోసం నూతన ప్రభుత్వం కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర ప్రభుత్వంకి తెలియజేస్తున్నాము. ఇతర రాష్ట్రాల్లో వెళ్లి ఉద్యోగ ఉపాధి పొందుతున్న యువతను మన రాష్ట్రంలోనే ఉద్యోగ ఉపాధి పొందే లాగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖలో ఉన్నటువంటి పూర్తి ఖాళీలను భర్తీ చేయాలని, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 20, 20, 22వ తేదీలలో విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుండి యువతీ యువకులు యువజన సమైక్య కార్యకర్తలు పాల్గొంటారు, రాయదుర్గం తాలూకాలో ఉన్నటువంటి యువతీ యువకులు నిరుద్యోగులు ప్రతి ఒక్కరు ఈ వర్క్ షాప్ కు హాజరై జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యువజన సమాఖ్యగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూకా కార్యవర్గ సభ్యుడు యోగేంద్ర, కణేకల్ మండల నాయకులు అశోక్, చిక్కన, వినయ్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ పట్ల అవగాహన ఉండాలి

**-శక్తి మైత్రి మహిళా సంఘం స్వచ్ఛంద సంస్థ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన ఉండడం చాలా మంచిది అని ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్ రాయల్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల ప్రభుత్వ మోడల్ కళాశాల యందు హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు?, మరి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని విద్యార్థులకు తెలపడం జరిగిందని తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో కలిసి జీవించాలని తెలిపారు. క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి తెలుపడం జరిగిందన్నారు. ఈ వ్యాధి పట్ల ఏ ఆర్ టి మందులు, ఏపీ ఎస్ఎసిఎస్ యాపు గూర్చి, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయ బృందం, ఓ ఆర్ డబ్ల్యు కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయసేవా సదస్సు



**రామగిరి మేజర్ న్యూస్** మంగాపురం గ్రామంలో మహిళాశక్తి అధ్యక్షురాలు సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది,పాలకవర్గం సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాల పాత్ర గురించి, మద్యపానం వలన కుటుంబం లో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాము అనే విషయాలపై ఒక నాటిక ప్రదర్శించడం జరిగింది. అలాగే సొసైటీ కార్యనిర్వహణాధికారి బి,కాంచన సమాజంలో మహిళల పాత్ర గురించి క్లుప్తంగా వివరించి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా మహాశక్తి సీఈవో రమీజ,టీంబక్ట్ నుండి గౌరి,పావని హాజరు కావడం జరిగింది.

# చేనేతల సమస్యలపై 14న రౌండ్ టేబుల్ సమావేశం



**ధర్మవరం మేజర్ న్యూస్:** చేనేతల సమస్యలపై ఈ నెల 14న రౌండ్ టేబుల్సమావేశాన్ని నిర్వహించనున్నట్టు ఏపీ చేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శివెంకటనారాయణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ....పట్టణంలోని కదిరిగేటు వద్దగల బ్రహ్మం గారిదేవాలయంలో వివిధ రాజకీయ పార్టీలనాయకులు, ప్రజాసంఘాలు, చేనేత కార్మికులతో సమావేశాన్ని 14న ఉదయం 9-30గంటలకు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రస్తుతం చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందన్నారు. 11 రకాల రిజర్వేషన్చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని, ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం ధర్మవరంలో ఏర్పాటుచేయాల, చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న జీఆర్సెల్క్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాలని, పవర్లూమ్స్ చేనేత కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయి చాలని తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గురువారం జేఆర్సిలాప్యాక్టరీ వద్ద నిర్వహిం చాల్సి ధర్నా నిమజ్జనాల కారణంగా వాయిదా వేయడంజరిగిందని, తిరిగి ఎప్పుడు ధర్నా ఉంటుందో ప్రకటిస్తామన్నారు.

# పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన టిడిపి నేతలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఘాటు వద్ద ధర్మవరానికి చెందిన పలువురు టిడిపి నేతలు బుధవారం నివాళు లర్పించారు. ధర్మవరం పట్టణానికి చెందిన బోర్వెల్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు పరిటాల రవి స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురం గ్రామానికి వెళ్లి రవి ఘాటు వద్ద నివాళులర్పించారు. అనంతరం పరిటాల కుటుంబ సభ్యులతో గడిపి పరిటాల రవి తమకున్న సాన్నిహిత్యాన్ని గురించి వివరించినట్లు మారుతి రెడ్డి పేర్కొన్నారు.

# తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోండి

## – తక్కువ ప్రీమియంతో బీమా పథకాలు – అవగాహన సదస్సులో పోస్టుమాస్టర్ మార్కండేయ

**హిందూపురం మేజర్ న్యూస్:** అన్ని వర్గాల ప్రజల సంక్షేమార్థం తపాలా శాఖ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పోస్ట్ మాస్టర్ మార్కండేయులు కోరారు. బుధవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో తపాలా శాఖ అమలు చేస్తున్న పథకాలపై అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టుమాస్టర్ మార్కండేయ మాట్లాడుతూ, సామాన్య, మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకొని తపాలా శాఖ ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుం దన్నారు. ఇందులో ముఖ్యంగా ఏడాదికి రూ.549 ప్రీమియం చెల్లిస్తే రూ.10 లక్షల బీమా సౌకర్యం ఉందన్నారు. అదే విధంగా ఏడాదికి రూ.749 ప్రీమియం చెల్లిస్తే రూ 15 లక్షల వరకు బీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ కు ఫోన్ అనుసంధానం, ఆధార్‌లో మార్పులు, చేర్పులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పోస్టల్ ఇన్సూరెన్స్ పథకం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. తక్కువ ప్రీమియంతో పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు. దీనికి తోడు పీఎం జె జె వై పథకం కింద ఏడాదికి రూ.436 చెల్లిస్తే సహజ మరణానికి రూ.2 లక్షల వరకు బీమా సౌకర్యం లభిస్తుందన్నారు. అలాగే పి ఎం ఎస్ బి వై పథకం కింద రూ.20 చెల్లిస్తే సహజ మరణానికి రెండు లక్షల



వరకు బీమా సౌకర్యం ఉంటుందని వివరించారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ మాట్లాడుతూ, ప్రైవేటు బీమా సంస్థల్లో ఇన్సూరెన్స్ లు నిర్వహించి మోసపోకుండా ప్రీమియంతో తపాలా శాఖ అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. తపాలా పథకాలపై న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బందికి అవగాహన కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు నాగరాజు రెడ్డి, సిద్దు, గోపాలకృష్ణ, సత్యనారాయణ, కళావతి, సంతోషి కుమారి, రత్న కుమార్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి నరసింహులు, పి ఎల్ ఐ డెవలప్‌మెంట్ అధికారి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

## – శివప్ప రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : చాకలి ఐలమ్మ ఆనాటి రజకారులకు పెత్తందారులకు వ్యతిరేక భూ పోరాటాలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు బాపనపల్లి శివప్ప పేర్కొన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం శివప్ప మాట్లాడుతూ మహిళ అయినప్పటికీ సాహసోపేత పోరాటం చేయడం గొప్ప విషయమన్నారు. ఆనాడు పేదల కోసం భూ పోరాటాలు చేసిన వీర వనిత అన్నారు. అటు రజకారులతోనూ, పెత్తందార్ల భూస్వాములతోనూ, ఎన్ని ఆటంకాలు నిర్బంధాలు చేసిన మొక్కలోనే ధైర్యంతో పోరాడిందని, ఆమె చేసిన పోరాటాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం



జిల్లా కార్యదర్శి బురుగుల నాగరాజు, నియోజకవర్గం అధ్యక్షుడు గంగాద్రి, జిల్లా మహిళా కన్వీనర్ కొత్తచెరువు రాధమ్మ, మాజీ కౌన్సిలర్ చెన్న కృష్ణమ్మ, నాయకులు శ్రీనివాసులు, వెంకటేశు, ఓబులేసు, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చేంత వరకు

# నిరసన కొనసాగిస్తాం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుంచి తమకు స్పష్టమైన హామీ వచ్చేంతవరకు నిరసన కొనసాగిస్తామని సత్యసాయి త్రాగునీటి సరఫరా కార్మికులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పంప్ హౌస్ వద్ద చేపట్టిన నిరసన దీక్ష ఏడవ రోజుకు చేరుకుంది. మూతికి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల యూనియన్ నాయకుడు మధుసూదన్ మాట్లాడుతూ, ప్రభుత్వం తమకు రావాల్సిన 7 నెలల వేతనాలు విడుదల చేసినట్లు తెలిపారన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, సంబంధిత అధికారులకు, మీడియా వారికి తమకు మద్దతు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అయితే పిఎఫ్ చెల్లింపు ఈఎస్ఐ అమలుపై స్పష్టమైన వివరణ లేదన్నారు. వీటిపై తగిన హామీలు ఇచ్చేంతవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పైపల్లి గంగాధర్, యూనియన్ నాయకులు రమేష్, శ్రీనివాస్, సత్యం, వెంకటేష్, చంద్ర, రవి, రఘు తదితరులు పాల్గొన్నారు.




# రాజ్యాంగాన్ని చిత్తశుద్ధితో అమలు చేద్దాం – జిల్లా కలెక్టర్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్ పేర్కొన్నారు. బుధవారం ఆలిండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమం నాయకులు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ డా.వినోద్‌కుమర్, డిఆర్వో రామకృష్ణరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారితో కలెక్టర్‌తో మాట్లాడుతూ రాజ్యాంగం విలువలను కాపాడుతూ పౌరులు మరియు ఉద్యోగస్తుల ప్రాథమిక హక్కులు సామాన్యుడికి ముఖ్యంగా అందే విధంగా కలిసి కృషి చేద్దామని వారికి తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యోగుల బదిలీలలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ముఖ్యమైన స్థానాలలో పోస్టింగ్ ఇవ్వాలని కలెక్టర్‌ను ఉద్యోగ సంఘం నాయకులు కోరారు. కలెక్టర్ స్పందిస్తూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలసిన వారిలో అలిండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్, కేంద్ర కార్యవర్గ సభ్యులు సోమశేఖర్, సభ్యులు శ్యాం బాబు, సుగప్ప, విద్యుత్ శాఖ ఇంజనీర్ భాను ప్రకాష్ పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జెఏసి దేశ వ్యాప్త ప్రతిఘటన నిరసనలో భాగంగా బుధవారం జిల్లా జెఏసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతపురము అంబేద్కర్ బ్రిడ్జి నుండి క్రిసెంట్ స్కూల్ మీదుగా జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వద్దని... ఐక్యతే ముద్దని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.ఓబులేసు, సుందర్‌బాబు, జిల్లా అధ్యక్షులు డా.కోట్ల గంగాధర్, ఉపాధ్యక్షులు దాసరి రామమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రామన్న, ట్రెజరర్ బిఎన్ శివలింగమూర్తి, జాయింట్ సెక్రటరి సుగమంచి శ్రీనివాసులు, కెవి చలపతి, డా.సుబ్బారాయుడు, నాయకులు నాగప్ప, రామాంజినేయులు, గోవర్ధన్, బండారు రామాంజినేయులు పాల్గొన్నారు.

# క్రికెట్‌ను తిలకించేందుకు వికలాంగులకు ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేయాలి

## – విహెచ్ పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లా కేంద్రం లో ఆర్డిటి స్టేడియంలో గత వారం రోజుల నుండి దులీప్ టోర్నమెంట్ జరుగుతున్నదని, ఈ టోర్నమెంట్ కు ఎంతోమంది ఆసక్తికరంగ వచ్చి తిలకిస్తున్నారని, ఈ టోర్నమెంట్లు వికలాంగులు కూడా తిలకించే విధంగ స్టేడియంలో ఒక ప్రత్యేక గ్యాలరీ వికలాంగుల కోసం ఏర్పాటు



చేయాలని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్ ను విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దులీప్ ట్రోఫీ ను వీక్షించడం ద్వారా వికలాంగులకు మనోస్థైర్యం పెరిగే అవకాశం ఉంటుందని వారిలో నైపుణ్యతను బయట పెట్టుకునే దానికి ఉంటుందని, ఎంతోమంది వికలాంగులు కూడ క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేకంగ ఒక కౌంటర్ ఏర్పాటు చేసి టికెట్లు ఇచ్చే విధంగ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని టీవీ టవర్ సమీపంలో రోడ్డు పై వెళున్న వ్యక్తిని ద్వి చక్ర వాహనం ఢీ కొన్న సంఘటన లో ముగ్గురికి తీవ్రంగా గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం లో టీవీ టవర్ కు చెందిన రంగస్వామి, బత్తలపల్లి మండలం లింగారెడ్డి పల్లికీ చెందిన ఈశ్వరయ్య, తరుణ్ లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి తరలించారు. వారిలో రంగస్వామి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్బరియా మసీదు వద్ద ఏఎస్పి బందోబస్తు చర్యలు




కదిరి,మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో బుధవారం వినాయక శోభాయాత్ర నిమజ్జనం సందర్భం గా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వి. రత్న , ఏ ఎస్ పి ఆర్ల శ్రీనివాసులు దగ్గరుండి నిమజ్జ న ర్యాలీ ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే పట్టణంలోని అక్బరియా మసీదు వద్ద , ఆలం ఖాన్ వలి మసీదు వద్ద ప్రత్యేకంగా భారి కేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు, ఏ ఎస్పి ఆర్ల శ్రీనివాసులు అక్బ రియా మసీద్ వద్ద బందోబస్తు చర్యలు నిర్వహిం చారు. మసీదుల వద్ద డప్పు శబ్దాలు, డీజే డాన్సులు ఆఫ్ చేయించి వినాయక విగ్రహ ప్రతిమల వాహనాలు ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. కదిరి డిఎస్పి శ్రీలత, పట్టణ సీఐ డివి నారాయణరెడ్డిలు ప్రత్యేకంగా పట్టణమంతా కలియ తిరుగుతూ వినాయక విగ్రహ ప్రతిమలు త్వరగా నిమజ్జనానికి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

# వృద్ధురాలు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన వృద్ధురాలు బుధవారం మధ్యాహ్నం మృతి చెందింది. ఆసుపత్రి లోని రోగుల సహాయకుల షెడ్డు లో అపస్మారక స్థితిలో పడి ఉండడంతో గమనించిన స్థానికులు విషయాన్ని ఆసుపత్రి వర్గాలకు తెలియజేశారు. దీంతో పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని మార్చురీ లో భద్ర పరిచారు.







## వినాయక నిమజ్జనం వేడుకల్లో

# ఆకట్టుకున్న లడ్డు వేలంపాట

### – టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నిమజ్జనం వేడుకలు

### – రెండు లడ్డూలను వేలం వేసిన నిర్వాహకులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో బుధవారం జరిగిన వినాయక నిమజ్జనం వేడుకల్లో లడ్డూ వేలంపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతపురం అర్బన్ కార్యాలయం వద్ద వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డూల వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మొదటి లడ్డూను ఒక లక్ష 56 వేల రూపాయలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి దక్కించుకున్నారు. మరో లడ్డును 50,001 రూపాయలకు టిడిపి నాయకుడు చంటి దక్కించుకున్నారు. లడ్డూలను ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా వారికి అందజేశారు. అనంతరం టిడిపి అర్బన్ కార్యాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. నగర వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ యాత్ర సాగింది. నిమజ్జన వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గంగారామ్, టిడిపి నాయకులు పోతుల లక్ష్మీ నరసింహులు, బండి కాశి విశ్వనాథ్, జస్వంత్ వ్యాస్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఖాళీ పోస్టులకు తాత్కాలిక పద్ధతిలో భర్తీ

### – ఆసక్తి ఉన్న అభ్యర్థులు సర్టిఫికెట్లతో 17న కురుగుంట పాఠశాలలో డెమోకు హాజరుకావాలి

### – అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము, సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులలో గెస్ట్/పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల పోస్టులకు తాత్కాలిక పద్ధతిలో పనిచేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలల ఖాళీల వివరాలు తిమ్మాపురం బాలికల పాఠశాలలో టిజిటి గణితశాస్త్రము, టిజిటి హిందీ, పిఈటి, నల్లమడ బాలికల పాఠశాలలో టిజిటి బౌతిక శాస్త్రము, పిఈటి, అమరాపురము బాలికల పాఠశాలలో పిజిటి ఇంగ్లీషు, మలుగురు బాలుర పాఠశాలలో టిజిటి హిందీ, టిజిటి గణిత శాస్త్రము, టిజిటి బౌతిక శాస్త్రము, బి.పప్పూరు బాలుర పాఠశాలలో టిజిటి హిందీ, హిందూపురము బాలుర పాఠశాలలో టిజిటి హిందీ, ఉరవకొండ బాలికల పాఠశాలలో జెఎల్ సివిక్స్, కణేకల్లు బాలుర పాఠశాలలో హెల్త్ సూపర్ వైజర్ పోస్టులకు తాత్కాలిక పద్దతిలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్హతలు జెఎల్‌కు పిజి, బిఈడి, టెట్ క్వాలిఫై సర్టిఫికెట్, పిజిటికు పిజి.బిఈడి,టెట్ క్వాలిఫై సర్టిఫికెట్, టిజిటి, డిగ్రీ, బిఈడి, టెట్ క్వాలిఫై సర్టిఫికెట్, (టి.జి.టి హిందీకు డిగ్రీతో పాటు పి.జి ఉండాలి), పి.ఈ.టి : బి.పి.ఎడ్, టెట్ క్వాలిఫై సర్టిఫికెట్, హెల్త్ సూపర్ వైజర్‌కు : బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 17న కురుగుంట బాలికల పాఠశాలలో జరిగే డెమో/వాక్ ఇన్ కు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఉదయం 11 గంటలకు హాజరు కావాలని జిల్లా కో ఆర్డినేటర్ తెలియజేశారు. బాలికల పాఠశాలలో మహిళలు, బాలుర పాఠశాలలో పురుషులకు మాత్రమే పోస్టుల భర్తీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## రైతుల అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం

# రు.20వేలు అందించండి – రైతు సంఘం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం సచివాలయ కేంద్రాల వద్ద బుధవారం రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో రైతుల ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలని అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం కింద రూ.20000లు అందించాలని, వ్యవసాయ పంప్ సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని కోరుతూ రైతు సంఘం నాయకులు వినతిపత్రాన్ని ఆయా సచివాలయ అధికారులకు అందజేశారు. రెండు లక్షల వరకు రైతుల రుణాలు రద్దు చేయాలని ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటు చేసి టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్ని రకాల ఎరువులు పురుగుమందులు రైతు సేవా కేంద్రాలు సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీతో అందించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతు సంఘం నాయకులు సిపిఎం పార్టీ యాడికి మండల కార్యదర్శి బషీర్ అహ్మద్ టౌన్ కార్యదర్శి మాయ కుంట్ల మోహన్, సంజీవులు, శ్రీనివాసులు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక ముదిరెడ్డి పల్లి లో సాయి గణేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో గణేష్ మహారాజు ఊరేగింపు ఘనంగా పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. గత 5 రోజులుగా భజనలు పూజా కార్యక్రమాలు అన్నప్రసాదాలతో ,భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ లడ్డు వేలం పాటలో 40 వేల రూపాయలు పలకడం విశేషం. నిమజ్జన కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా జై బోలో గణేష్ మహారాజ్ కి అనే నినాదాలతో హోరెత్తిస్తూ కొనసాగించారు, ఇలాంటి కార్యక్రమాలు హిందూ బంధువులలో సమైక్యత ,సోదర భావం, భక్తి భావాన్ని పెంపొందిస్తుందని ,ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు సత్య ప్రసాద్‌కు ఘన సత్కారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన సత్య ప్రసాద్ ను బుధవారం కరణం చిక్కప్ప ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం గంధం శ్రీనివాసులు మాట్లాడుతూ... బావి పౌరులను తయారుచేసే ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకొచ్చిన సౌమ్యులు, ఉత్తమ ఉపాధ్యాయుడు సత్య ప్రసాద్ ను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సత్య ప్రసాద్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల యావత్తు ఉపాధ్యాయ లోకం హర్షిస్తోందని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సత్య ప్రసాద్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వెంగమనాయుడు కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు రవి మంగళవారం విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో పామిడి మండల టీం తారక్ సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్న యువకుడు రవి మృతి చెందడం తీరనిలోట న్నారు. ప్రతి ఒక్కరూ ఆ కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన వినాయక చవితి వేడుకలు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం పాత చామలపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ నందు వినాయక చవితి వేడుకలు బుధవారం రోజున ప్రశాంతంగా ముగిశాయి. వినాయక చవితి వేడుకల్లో స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదం అన్నదానం వితరణ చేశారు. గ్రామంలో విగ్నేశ్వరుని ప్రతిరోజు వివిధ వేషధారణలతో అలంకరించి ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత చామలపల్లి కాలనీవాసులు పెద్దలు జి నారాయణప్ప, కే స్కూల్ నరసింహప్ప, జి నరసింహప్ప, జి పెద్ద నరసింహప్ప, మద్దన్నగారి నారాయణప్ప, ఎర్రప్ప, ఎస్ గంగప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు జి నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ, సభ్యులు శివప్ప, చిన్నలు, పెద్దలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో సేవల బోర్డు ప్రదర్శించాలి

**- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్ :** తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద మండల స్థాయిలో అందే సేవల బోర్డును తయారుచేసి ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ సంబంధించి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల సర్వేయర్లు, సిఎస్డిటిలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ పై త్వరలో ముఖ్యమంత్రి గారు రివ్యూ నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యలను జిల్లాలోని అధికారులందరూ పరిష్కరించే దిశగా వెళుతున్నారని, దీనిని మరింత త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే రీ ఓపెన్ చేసినవి ప్రోగ్రెస్ లో 18 ఉన్నవని, 15 జూన్ మాసం నుండి 106 ఉన్నవని, దీనిని స్వయంగా ఓపెన్ చేసి చూడడం జరిగిందని, ఒక అర్జీ దారునికి మాట్లాడడం కూడా జరిగిందన్నారు. ఆ రైతును ఎందుకు రీ ఓపెన్ అయిందని అడగగా, ఆ రైతు తెలపడం ఏమంటే ఎవ్వరు పొలం దగ్గర వచ్చి ఎంక్వైరీ చేయకుండానే పరిష్కరించడం జరిగిందని అందులో తెలిపి ఉన్నారని, అందువల్ల రీ ఓపెన్ చేసామని సదరు అర్జీదారుడు తెలిపారని తెలిపారు. ఇది నిజమని కొంతమంది అధికారులు రెండు రోజుల్లో ముందు ఓపెన్ చేసి ఏదో ఒక విధమైన సమాధానం రాసి సమస్య పరిష్కారమైనట్లు తెలుపుతున్నారని, అలాకాకుండా ఇప్పటినుండి అర్జీ వచ్చిన రోజునే ఓపెన్ చేసి దానిని క్షుణ్ణంగా పరిశీలించి అర్థం చేసుకుని పరిష్కరించేందుకు గడువు ఉంటుందని, సమస్యను సంపూర్ణంగా పరిష్కరించేందుకు వీలవుతుం దని తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ లో అర్జీదా రుని సమస్య పరిష్కారమైన తర్వాత దానికి సంబంధించిన మెసేజ్ అర్జీదారునికి వెళ్తుందని అంతేకాకుండా సమస్య పరిష్కరించిన తర్వాత వారికి ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా కానీ, ఎండార్స్మెంట్ పంపాలని తెలియజేశారు. వారికి తెలియజేసిన ఎండార్స్మెంట్ ను కార్యాలయంలో సంబంధిత ఫైల్ నందు భద్రపరచాలని తెలిపారు. జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి 1346 అర్జీలు వచ్చాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. దీనిలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అర్జీలు ఉంటే ఏ విధంగా పరిష్కరించాలో తెలియజేయాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి 294 అర్జీలు వచ్చాయని, దీనికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్ వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సు సంబంధించి 268 ఉన్నాయని, మండల సర్వేయర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఏడి సర్వే వారిని ఆదేశించారు. పంచాయతీ రాజ్ కు సంబంధించి 260 వచ్చాయని, దీనికి సంబంధించి డిపిఒ, జిల్లా పరిషత్ సీఈఓ కు త్వరగా పూర్తి చేయువిధంగా చూడాలన్నారు. పోలీస్ 232, సివిల్ సప్లై 156, సోషల్ వెల్ఫేర్ 103, ఏపీ ఎస్పీడీసీఎల్ 90, సమగ్ర శిక్ష అభియాన్ 87, తెల్ల రేషన్ కార్డుల కొరకు 130, పంచాయతీ సెక్రటరీలు, 86, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీలపై 75 ఫిర్యాదులు వచ్చాయని దీనిపై డిపిఒ, డిడి సోషల్ వెల్ఫేర్, డిస్ట్రిక్ బిసి వెల్ఫేర్, డీఈవో క్షేత్రస్థాయిలో పర్యటించి వీరిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలన్నారు. సమస్య పరిష్కరించేటప్పుడు క్వాలిటీ ఇండార్స్మెంట్ నమోదు చేయాలని, సమస్య చూశాము పరిష్కరించాము అని నాలుగు పదాలు కాకుండా అర్జిదారునికి అర్థమయ్యే విధంగా కనీసం 15 పదాలతో నిండిన ఎండార్స్మెంట్ ఉండాలన్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను 24 గంటల లోపల ఓపెన్ చేసి మీకు సంబంధించినవి కాకుండా ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే పంపే విధంగా పుష్ చేయాలన్నారు. ప్రతి ఒక్క కార్యాలయంలో పీజీఆర్ఎస్ నోడల్ ఆఫీసులను నియమించాలని తెలిపారు. పిజిఆర్ఎస్ నోడల్ అధికారులు మరియు జిల్లా అధికారులు పెండింగ్ కేసులు గురించి వాట్సాప్ గ్రూప్ లో వెంటనే స్పందించాలన్నారు. ప్రతి ఒక్కరూ వాట్సప్ గ్రూపులో యాక్టివ్ గా ఉండాలన్నారు. మండల్ స్థాయిలో జరిగే కుల ధ్రువీకరణ పత్రము, అడంగల్, 1బి, తెల్ల రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇలాంటి సమస్యలను జిల్లా స్థాయిలో అర్జీలు వస్తున్నందున మండల స్థాయిలో ఇవ్వవలసిన సేవలు అని ఒక బోర్డును తయారుచేసి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ముందు సోమవారం ప్రదర్శించాలని, తద్వారా ప్రజలకు మండల స్థాయిలో పరిష్కరించే సమస్యలని ప్రజలకు తెలియజేయాలని, ఇది తెలుగులో ఉండాలని, తద్వారా ప్రజలు జిల్లా కేంద్రాలకు రాకుండా మండల స్థాయిలో పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల సర్వేయర్లు, సి ఎస్ డి టిలు, తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి నాయకుడు శివశంకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్





**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని కొల్లకుంట గ్రామంలో వైసిపి కుటుంబ సభ్యులపై టిడిపి నాయకులు మూకుమ్మడి దాడి ఘటనలో గాయాలకు గురై హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, స్థానిక వైఎస్ఆర్పిపి సమన్వయకర్త దీపిక లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి మనోధైర్యం ఇచ్చారు. దాడిలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఉషశ్రీ చరణ్, దీపికలు స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేశారు. వైసిపి నాయకులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి, వైసిపి నాయకులకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ అంబేద్కర్ సర్కిల్లో నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలవుతుందని అంబేద్కర్ రాజ్యాంగం అమలయ్యే విధంగా టిడిపి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని విన్నవించారు. వైసిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న సంఘటనను తెలుసుకున్న వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, రూరల్ సీఐ ఆంజ నేయులు సంఘటన స్థలానికి విచ్చేసి ఇరు వర్గాల వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ప్రజలకు అంతరాయం జరగ కుండా నిరసనను విరమించాలని సూచించారు. టిడిపి నాయకులు, వైసిపి నాయకులపై మూకుమ్మడి దాడి చేస్తే వైసిపి నాయకులపై కేసు ఎలా నమోదు చేస్తారని సిఐలతో ఉషశ్రీ చరణ్ వాదించారు. టిడిపి నాయకులపై కేసు నమోదు చేశామని చెప్పడంతో నిరసన కార్యక్రమం విరమించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందా లేక రెడ్ బుక్ రాజ్యాంగ అమలవుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ కక్ష తో కొల్లకుంటలో వైసిపి నాయకుడు శివ శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులపై టిడిపి గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఆరోపించారు. 3నెలలుగా ఎక్కడ చూసినా వైసిపి నాయకులపై దాడులు జరుగుతున్నాయని వీటిని ఎదుర్కోవడానికి వైసిపి కుటుంబ సభ్యులందరూ సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. జరగబోవు రోజుల్లో వైసిపి నాయకులకు అండ దండగా ఉంటూ వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు బలరాం రెడ్డి, జబిఉల్లా, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, లేపాక్షి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంజనరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతగా విధులు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం మేజర్ న్యూస్ :విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో 2022 - 23 బ్యాక్ లాగ్ రిక్రూట్మెంట్ (పిహెచ్) కింద 14 మందికి ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. 2022 - 23 బ్యాక్ లాగ్ రిక్రూట్మెంట్ (పిహెచ్) కింద ఉద్యోగ నియామక పత్రాలను అందించడం పట్ల ఉద్యోగులంతా జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో జె.మారుతి, సీనియర్ అసిస్టెంట్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.